



# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




గుడ్ న్యూస్.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధరలు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 02 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 89/ పేజీలు : 8 / వెల : రూ.5/-


## ఏపీ, తెలంగాణల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై..

# తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

- ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచాలి
- ఇది పూర్తి అహేతుకం, రాజ్యాంగ విరుద్ధం..
- ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలి
- 2026 తర్వాత ప్రచురించే జనాభా లెక్కల వరకు వేచి చూడాలి
- జమ్మూకశ్మీర్ పునర్విభజన వేరు... అది కేంద్రపాలిత ప్రాంతం కిందికి వస్తుంది'
- డీలిమిటేషన్‌కు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్న తేడా ఉండదు
- డీలిమిటేషన్‌పై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య చాలా వివాదం నడుస్తోంది
- 2026 తర్వాతైనా నియోజకవర్గాల పునర్విభన చేపడతారా?



ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో చెప్పినట్లుగా తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ దాఖలైన కేసులో సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం తదుపరి ఉత్తర్వులు జారీ చేస్తామంది.

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో చెప్పినట్లుగా తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ దాఖలైన కేసులో సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం తదుపరి ఉత్తర్వులు జారీ చేస్తామంది. "ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్లు పెంచాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఆ పని చేయకుండా కొత్తగా కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడిన జమ్మూకశ్మీర్‌లో మాత్రమే అసెంబ్లీ సీట్లను పునర్విభజించింది. ఇది పూర్తి అహేతుకం, రాజ్యాంగ విరుద్ధం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చిన ఐదేళ్ల తర్వాతే ..2లో..

## పహల్గాం ఘటన.. భారత్-పాక్ సరిహద్దులో...

# ఉగ్రకుట్ర భగ్నం..!!

### ఆపరేషన్‌లో భారీగా ఆయుధాలు పట్టుబడ్డాయి

- వాటిలో తుపాకులు, గ్రనేడ్లు ఉన్నాయి..
- సరిహద్దులో ఇలా ఆయుధాలు పట్టుబడటం కలకలం రేపుతోంది
- బంగ్లా సరిహద్దులో కూడా పాక్ ఐఎస్ఐ కలకలం సృష్టించినట్లు వార్తలు
- ఢాకా-ఇస్లామాబాద్‌ల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యాయి
- పర్యాటకుల తలపైనే గురిపెట్టి కాల్చారు
- మొత్తం 10 నిమిషాల్లో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు
- ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి



అమృత్‌సర్ సమీపంలోని భారత్-పాక్ సరిహద్దులో ఉగ్ర కుట్రను మన బలగాలు భగ్నం చేశాయి.

భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉగ్ర కుట్ర భగ్నమైంది. అమృత్‌సర్ సమీపంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీగా ఆయుధాలు పట్టుబడ్డాయి. వాటిలో తుపాకులు, గ్రనేడ్లు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో సరిహద్దులో ఇలా ఆయుధాలు పట్టుబడటం కలకలం రేపుతోంది. బీఎస్ఎఫ్ ఇంటిలిజెన్స్ వింగ్ సమాచారం మేరకు ఏప్రిల్ 30 సాయంత్రం ఈ ఆపరేషన్ నిర్వహించారు. దానిలో భాగంగా ఆయుధాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించారు. దీనిపై తదుపరి దర్యాప్తు నిర్వహించనున్నారు. బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు అత్యంత వేగవంతంగా, సమన్వయంతో వ్యవహరించడంతో ఈ ఉగ్ర కుట్ర భగ్నమైంది. ఇదిలాఉంటే.. బంగ్లా సరిహద్దులో కూడా పాక్ ఐఎస్ఐ కలకలం సృష్టించినట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల కాలంలో మహమ్మద్ యూనస్ అధికారంలోకి వచ్చాక.. ఢాకా-ఇస్లామాబాద్‌ల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యాయి. దీంతో పాక్ నిఘా సంస్థ

## కులగణనలో...


# దేశానికే ఆదర్శం..!!

### తెలంగాణ మోడల్ తీసుకోండి

- జన గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయం
- కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు
- కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు..
- కులగణనలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం..అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి
- కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలి
- రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం...
- కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది
- ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం
- రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం..
- తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం
- ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి
- కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి : కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచన

2లో

**హైదరాబాద్:** జన గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో మొదటిగా ఆయనకు అభినందనలు చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం. దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి. దీనిపై దిల్లీలోని



జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టాం. కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలి. అందులో కేంద్రమంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలి. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు.రాష్ట్రంలో 8వేల పేజీల్లో



ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాలు నిర్వహించారు.

## ఉపాధి హామీ పథకం దేశానికి...

# ఒక వరం..!!

### మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాలు

### ఉపాధి హామీ శ్రామికులతో పవన్ కల్యాణ్ ముఖాముఖి

- జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారింది
- సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారు
- గత ఆర్థిక సంవత్సరంలోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10,669 కోట్లు ఖర్చు చేశాం
- కేవలం వేతనాలకే రూ.6,194 కోట్ల వ్యయం అయిందని వివరించారు
- పల్లె పండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం
- ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తోంది...
- రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు..ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుద్దాం
- మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగే ఉపాధి శ్రామికులు కూడా గొప్పవారే...
- వైకాపా హయాంలో ఏపీనీ అప్పుల పాల్జేశారు...మద్య నిషేధమంటూ వచ్చి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది
- వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి
- రాష్ట్రంలో ఉపాధి హామీ శ్రామికులకు ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించాం : డిప్యూటీ సీఎం పవన్

2లో

**మంగళగిరి:** ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో పవన్ కల్యాణ్ ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందన్నారు. సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10,669 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్ల వ్యయం అయిందని వివరించారు. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. "పల్లె పండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. దీని వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తోంది. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుద్దాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగే ఉపాధి శ్రామికులు కూడా గొప్పవారే. వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల పాల్జేశారు. మద్య నిషేధమంటూ వచ్చి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్

# పహల్గాం ఘటన.. భారత్-పాక్ సరిహద్దులో ఉగ్రకుట్ర భగ్నం

**(మొదటిపేజి తరువాయి)** ఐఎస్ఐ, మిలిటరీ అధికారులు బంగ్లాదేశ్‌లోని భారత్ సరిహద్దుల వైపునకు రావడం పెరిగింది. ఆ దేశంలోని ర్యాడికల్ గ్రూప్స్‌తో కూడా పాక్ సంబంధాలు పెట్టుకొంటోంది. ఈ నేపథ్యంలో బంగ్లా-భారత ర్యాడికల్ గ్రూపులను పాకిస్థాన్ వాడుకొనే అవకాశాలున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఈనేపథ్యంలో భద్రతా ఏజెన్సీలు బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లోని పోస్టులపై దృష్టిపెట్టాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో



26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పర్యాటకుల తలపైనే గురిపెట్టి కాల్చారు. మొత్తం 10 నిమిషాల్లో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ ఘటనతో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది.

## ఉపాధి హామీ పథకం దేశానికి ఒక వరం..!!


**(మొదటిపేజి తరువాయి)** నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి" అని పవన్ కల్యాణ్ వివరించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ శ్రామికులకు ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల జీవిత బీమా లభిస్తుందన్నారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే వచ్చే పరిహారాన్ని రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఈ మేరకు పవన్ సమక్షంలో ఎస్‌బీఐతో పంచాయతీరాజ్ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు.

## కులగణనలో దేశానికే ఆదర్శం..!!

**(మొదటిపేజి తరువాయి)** 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి" అని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**ఆత్మకూరు:** రాష్ట్రంలో తొలిదశలో పూర్తిచేసిన 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు



నియోజకవర్గం నారంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. రూ.216 కోట్లతో ఈ 11 పార్కులను ప్రభుత్వం పూర్తిచేసింది. దీంతో పాటు మరో 39 ఎంఎస్ఎంఈ పార్కులను రూ.376 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. పూర్తయిన పార్కులు అనకాపల్లి, పీలేరు, రాజానగరం, బద్వేల్, గన్నవరం, పాణ్యం, డోన్, ఆత్మకూరు(నారంపేట), దర్శి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఉన్నాయి. వీటితో పాటు రాంబిల్లిలోని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌నూ(ఎఫ్ఎఫ్‌సీ) సీఎం ప్రారంభించారు. 2028 నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## అమరావతి రీలాంచ్‌కు కౌంట్ డౌన్..

**ఎస్పీజీ ఆధీనంలోకి సభా ప్రాంగణం.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో..**

ఏపీ రాజధాని అమరావతి రీలాంచ్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం అమరావతిలో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి



చేశారు. మోదీ టూర్ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న సీఎం చంద్రబాబు.. ఫినిషింగ్ టచ్ ఇస్తున్నారు. అటు.. అమరావతిలోని సభా ప్రాంగణాన్ని ఎస్పీజీ ఆధీనంలోకి తీసుకుంది. భద్రతా కారణాల రీత్యా హెలీపాడ్ నుంచి వేదిక వరకు కారులో నుంచే అభివాదం చేస్తూ గ్రౌండ్ దగ్గరకు చేరుకోనున్నారు. ఇప్పటికే.. ప్రధాని మోదీ అమరావతి పర్యటనపై ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. మోదీ పర్యటన ఏర్పాట్లను మంత్రుల కమిటీ పర్యవేక్షిస్తోంది. దానిలో భాగంగా.. సభా వేదిక దగ్గర కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రుల కమిటీ సమావేశమైంది. మోదీ సభ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ చర్చించారు. మోదీ సభ పర్యవేక్షణ అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని.. మంచినీరు.. మజ్జిగ ఉండేటట్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజధాని అమరావతి రీలాంచ్ కార్యక్రమ వేదికపై మొత్తం 14 మంది కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదికపై మోదీతో పాటు.. గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కేంద్ర, రాష్ట్రాల మంత్రులు ఆశీనులు అయ్యేలా ఏర్పాట్లు చేశారు. బహిరంగ సభకు మూడు వేర్వేరు ప్రాంగణాలు ఏర్పాటు చేసినా.. వేదిక మాత్రం ఒక్కటే ఉండనుంది. వేదిక ఎదురుగా అమరావతి రైతులకు ప్రత్యేకమైన గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఇక.. అమరావతి పర్యటనలో రేపు 49వేల 40 కోట్ల పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఏపీ హైకోర్టు, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారులు, న్యాయమూర్తుల నివాస సముదాయాలకు భూమి చేస్తారు. అలాగే.. పలు జాతీయ సంస్థలకు చెందిన 57వేల 962 ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

## ప్రధాని మోదీ పర్యాటనకు ఏపీ ప్రభుత్వం

# పటిష్ట చర్యలు

**ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏపీ రాజధాని అమరావతిలో శుక్రవారం నాడు పర్యటించనున్నారు. మోదీ పర్యటన దృష్ట్యా ఏపీ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.**

**అమరావతి:** అమరావతి పున: ప్రారంభ పనులకు రేపు(మే 2) ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాని మోదీ సభకు దాదాపు 5 లక్షల మంది వస్తారని



ప్రభుత్వం అంచనా వేసింది. రాజధానికి తరలివచ్చే ప్రజల కోసం రవాణా వసతి కల్పిస్తుంది. ఇందుకోసం 8 వేల బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాజధాని చుట్టుపక్కల ఉన్న 8 జిల్లాల నుంచి భారీగా జనం వచ్చే అవకాశం ఉంది. ఈ 8 జిల్లాలకు మొత్తం 6,600 బస్సులు కేటాయించింది. మిగిలిన జిల్లాల్లోని 120 నియోజకవర్గాలకు 1400 బస్సులు ఏర్పాటు చేసింది. ఇవాళ(గురువారం) రాత్రికి సంబంధిత గ్రామాలకు బస్సులు చేరుకోనున్నాయి. ఒక్కో బస్సుకు ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఇన్‌చార్జిగా ప్రభుత్వం నియమించింది. సభకు జనాలను తీసుకెళ్లి తిరిగి ఇంటికి చేర్చే బాధ్యత ఇన్‌ఛార్జులకు అప్పగించింది. ఏర్పాట్ల పర్యవేక్షణకు మండలానికి ఒక ఇన్‌ఛార్జికి బాధ్యతలు అప్పగించింది. బస్సులు రేపు(శుక్రవారం) మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక చేశారు. రాజధానికి వెళ్లే ప్రజలకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. వేసవి దృష్ట్యా సభకు వచ్చే ప్రజలకు మజ్జిగ, ఓఆర్ఎస్, పండ్లు పంపిణీ చేయనుంది. జిల్లాల పౌరసరఫరాల శాఖాధికారులకు ఆహారం సరఫరా బాధ్యత అప్పగించింది. సభకు వచ్చే మార్గాల్లో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసింది. సభా గ్యాలరీల్లోనూ ఆరుగురు సిబ్బందితో కూడిన వైద్య బృందాన్ని ప్రభుత్వం సిద్ధంగా ఉంచింది.

**ప్రధాని పర్యాటన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి: మంత్రి నారాయణ**

ఇవాళ(గురువారం) ఉదయం అధికారులతో సమీక్ష సమావేశం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. రేపు(శుక్రవారం) మధాహ్నం 3:20లకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వస్తారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యాటన కోసం అన్ని ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. 29 గ్రామాల ప్రజలు, రైతులను స్వయంగా సీఎం చంద్రబాబు ఆహ్వానించారని అన్నారు. రైతుల త్యాగం మరువలేనిదని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

**అందుబాటులో ప్రత్యేక మెడికల్ టీం: మంత్రి పయ్యావుల కేశవ్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగించే సభా ప్రాంగణం సిద్ధం అయిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బస్ దిగిన తర్వాత ప్రజలు పెద్దగా నడవడానికి ఇబ్బంది లేకుండా వేదిక నిర్మాణం జరిగిందని తెలిపారు. ప్రత్యేక మెడికల్ టీం కూడా అందుబాటులో ఉందని చెప్పారు. రాజధాని అమరావతి పనుల ప్రారంభోత్సవం కోసం ఇవాళ రాష్ట్రం మొత్తం ఉత్సాహంగా చూస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

**మూడు రాజధానుల పేరుతో జగన్ హింస: మంత్రి కొల్లు రవీంద్ర**

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో పెట్టిన హింస అందరూ చూశామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.

**ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు: మంత్రి నాదెండ్ల మనోహర్**

రాజధాని కార్యక్రమం మనదనే భావన ప్రజల్లో అందరికి వచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రధాని సభకు ఏర్పాట్లు అన్ని బాగా జరిగాయని అన్నారు. జిల్లాల నుంచి వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.

**సభ భద్రత చాలా ముఖ్యం: నోడల్ ఆఫీసర్ వీర పాండ్యాన్**

ప్రధాని మోదీ బహిరంగ సభకు సంబంధించి మంత్రులు అధికారులు సమావేశం నిర్వహించారని నోడల్ ఆఫీసర్ వీర పాండ్యాన్ తెలిపారు. ఈ మేరకు అధికారులు, భద్రతా సిబ్బందికి సూచనలు చేశారు. బహిరంగ సభకు వచ్చే వారికి భద్రత చాలా ముఖ్యమని అన్నారు. వర్షం వస్తే ఏం చేయాలనే అంశంపై దృష్టి పెట్టామని చెప్పారు. తిరుపతి తొక్కిసలాట సంఘటన దృష్టిలో పెట్టుకోని ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎలాంటి తొక్కిసలాట లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, భద్రతా సిబ్బందికి నోడల్ ఆఫీసర్ వీర పాండ్యాన్ సూచించారు.

## ఏపీ, తెలంగాణల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై...

# తీర్పు రిజర్వు చేసిన సుప్రీంకోర్టు

జమ్మూకశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేశారు" అని పిటిషనర్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజన్ వాదిస్తూ... "ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలంటే 2026 తర్వాత ప్రచురించే జనాభా లెక్కల వరకు వేచి చూడాలి. జమ్మూకశ్మీర్ పునర్విభజన వేరు... అది కేంద్రపాలిత ప్రాంతం కిందికి వస్తుంది" అని పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్ న్యాయవాది విభేదించారు. డీలిమిటేషన్‌కు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్న తేడా ఉండదన్నారు. "డీలిమిటేషన్‌పై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య చాలా వివాదం నడుస్తోంది. ఈ ప్రక్రియపై పూర్తి అయోమయం నెలకొంది. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం జమ్మూకశ్మీర్




కోసం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసినా అందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను చేర్చలేదు. 2026 తర్వాతైనా నియోజకవర్గాల పునర్విభన చేపడతారా? అన్నదానికి స్పష్టమైన సమాధానం లేదు" అని తెలిపారు. తర్వాత అదనపు సొలిసిటర్ జనరల్ నటరాజన్ వాదనలు వినిపిస్తూ.. 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కల వివరాలను ప్రచురించేంత వరకూ దేశంలో నియోజకవర్గాల పునర్విభజన చేయాల్సిన అవసరం లేదని ఆర్టికల్ 82లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చినట్లు చెప్పారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ సూర్యకాంత్ తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## భారతీయ సినిమా...

# ఉన్నత శిఖరాలకు చేరుకుంది..

**వేవ్స్ సమ్మిట్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ..**

**వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ -వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచ మీడియా పవర్ హౌస్‌గా భారత దేశాన్ని సమున్నతంగా నిలిపేందుకు భారత ప్రభుత్వం 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తోంది.. నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు..**



వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ -వేవ్స్ ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచ మీడియా పవర్ హౌస్‌గా భారత దేశాన్ని సమున్నతంగా నిలిపేందుకు భారత ప్రభుత్వం 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తోంది.. నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ.. పేర్కొన్నారు. గత 100 సంవత్సరాలలో, భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకు చేరుకుందని ప్రధాని మోదీ అన్నారు. వేవ్స్ సమ్మిట్ 2025 (కనెక్టింగ్ క్రియేటర్స్, కనెక్టింగ్ కంట్రీస్) తో 100 కి పైగా దేశాల నుంచి కళాకారులు, సృష్టికర్తలు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలను ఒకే గొడుగు కిందకు వచ్చారని ప్రధాని మోదీ అన్నారు.. WAVES సమ్మిట్ సృజనాత్మకత కేంద్రంగా అభివర్ణించారు. కాగా.. ఈ వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ లో బాలీవుడ్, టాలీవుడ్ సహా.. భారత సినీ ఇండస్ట్రీకి చెందిన అగ్రనటులు, పలువురు వ్యాపార దిగ్గజాలు, కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు.. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. **తొలిసారిగా..** కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అన్న ట్యాగ్ లైన్‌తో ఈ వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్) సమ్మిట్‌ను నిర్వహిస్తున్నారు. 90కి పైగా దేశాల నుంచి పదివేల మందికి పైగా ప్రతినిధులు, 300కి పైగా కంపెనీలు, 350కి పైగా స్టార్ట్ అప్‌లు ఈ భారీ సదస్సులో పాలు పంచుకుంటున్నాయి. మూవీలు, ఓటీటీ, గేమింగ్, కామిక్స్, డిజిటల్ మీడియా, AI అన్నింటిని ఒకే వేదికపై అనుసంధానిస్తూ మీడియా-వినోద రంగంలో మన దేశ సత్తాను చాటడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం.. సినిమాలు, డిజిటల్ మీడియా, బ్రాడ్ కాస్టింగ్ విభిన్న రంగాలపై లోతుగా చర్చలు జరగనున్నాయి.. భారతదేశం తొలిసారిగా గ్లోబల్ మీడియా డైలాగ్‌కి ఆతిథ్యం ఇస్తూ.. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ ను నిర్వహిస్తోంది.

## గుడ్ న్యూస్.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధరలు..

**సామాన్యులకు ఎంతో అవసరమైన గ్యాస్ ధరలు కాస్త తగ్గాయి.. వాణిజ్య వ్యాపారులకు ఉపశమనం కలిగించ డానికి.. చమురు మార్కెటింగ్ కంపెనీలు 2025 మే 1 నుంచి అమలులోకి వచ్చేలా వాణిజ్య LPG గ్యాస్ సిలిండర్ల ధరలను సవరించాయి. 19 కిలోల వాణిజ్య LPG గ్యాస్ సిలిండర్ ధర గురువారం నుంచి తగ్గాయి.. అయితే.. ప్రాంతాల వారీగా ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.**




సామాన్యులకు ఎంతో అవసరమైన గ్యాస్ ధరలు కాస్త తగ్గాయి.. వాణిజ్య వ్యాపారులకు ఉపశమనం కలిగించడానికి.. చమురు మార్కెటింగ్ కంపెనీలు 2025 మే 1 నుంచి అమలులోకి వచ్చేలా వాణిజ్య LPG గ్యాస్ సిలిండర్ల ధరలను సవరిం చాయి. 19 కిలోల వాణిజ్య LPGగ్యాస్ సిలిండర్ ధర గురువారం నుంచి తగ్గాయి.. అయితే.. ప్రాంతాల వారీగా ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య LPG సిలిండర్ రిటైల్ అమ్మకపు ధర 15రూపాయల మేర ధర తగ్గింది.. నేటి నుండి రూ.1747.50.లుగా ఉంది. హైదరాబాద్ లో వాణిజ్య సిలిండర్ 19 కేజీల ధర.. రూ.1969 గా ఉంది.. రూ.16.5 ధర తగ్గింది. 47.5 కేజీల సిలిండర్ ధర రూ.4198. 50 గా ఉంది.. రూ.41.5 ధర తగ్గింది. గృహావసరాలకు వినియోగించే LPG గ్యాస్ సిలిండర్ ధర హైదరాబాద్‌లో 14.2 కేజీలది రూ.905 గా ఉంది. ఈ ధరలో ఎలాంటి మార్పు లేదు.. 5కేజీల సిలిండర్ ధర రూ.335.5 గా ఉంది. దీని ధరలో కూడా ఎలాంటి మార్పుల లేదు.. విజయవాడలో వాణిజ్య సిలిండర్ 19 కేజీల ధర.. రూ.1921 గా ఉంది.. రూ.44.5 ధర తగ్గింది. 47.5 కేజీల సిలిండర్ ధర రూ.4800 గా ఉంది.. రూ.110.5 ధర తగ్గింది. గృహావసరాలకు వినియోగించే LPG గ్యాస్ సిలిండర్ ధర విజయవాడలో 14.2 కేజీలది రూ.877.5 గా ఉంది. 5కేజీల సిలిండర్ ధర రూ.326 గా ఉంది.

**తగ్గిన ధరలు ఇవే..** 19 కిలోల వాణిజ్య LPG గ్యాస్ సిలిండర్ ధర ఈరోజు నుండి రూ.14.5 తగ్గింది. ఢిల్లీలో, 19 కిలోల వాణిజ్య LPG సిలిండర్ రిటైల్ అమ్మకపు ధర నేటి నుండి రూ.1747.50. లుగా ఉంది. ముంబైలో రూ. 1699, కోల్‌కతా రూ.1851.50, చెన్నైలో రూ. 1906లుగా ఉంది. అయితే, గృహ వినియోగ LPG సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు లేదు.. గత నెలలో, దేశీయ వంట గ్యాస్ లేదా LPG గ్యాస్ ధరను పంపిణీ సంస్థలు సిలిండర్‌కు రూ.50 పెంచాయి.. గృహ వినియోగ వంట గ్యాస్ పెరిగిన ధర 8 ఏప్రిల్ 2025 నుండి అమలులోకి వచ్చింది. వివిధ నగరాల్లో LPG సిలిండర్ల ధరలను తనిఖీ చేయడానికి మీరు ఇండేన్ అధికారిక వెబ్‌సైట్‌ను కూడా క్లిక్ చేయవచ్చు. స్థానిక పన్నుల కారణంగా దేశీయ వంట గ్యాస్ ధరలు రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి మారుతూ ఉంటాయి.. దేశీయ సిలిండర్ ధరలలో చివరి సవరణ గత సంవత్సరం మార్చి 1న జరిగింది. వాణిజ్య, గృహ LPG సిలిండర్ల కోసం నెలవారీ సవరణలు సాధారణంగా ప్రతి నెల మొదటి రోజున జరుగుతాయి..

## అమరావతిని నాశనం చేశారు..

**జగన్‌పై హోం మంత్రి అనిత ఫైర్**

**కృష్ణా:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమరావతి పర్యటన సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి వస్తున్నారని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో



పాల్గొని ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో గన్నవరానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కేసులు పెట్టిన మళ్లీ తెలుగు దేశం పార్టీకే అధికారాన్ని పట్టం కట్టారని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో 2019 నుంచి 2024 వరకు అమరావతిని నాశనం చేశారని మండిపడ్డారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ప్రారంభమైన అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి గురించే పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎంగా నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం జరగడం ఇది చాలా శుభ సూచకమని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో
# శాంతి చర్చలు జరపాలి

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

**జగ్గంపేట మే 01సూర్య న్యూస్:** అంతర్జాతీయ శ్రామిక వర్గ పోరాట దినోత్సవం మే డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, (APRCS), అఖిల భారత కార్మిక



సంఘాల సమాఖ్య (AIFTU) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో ఏపీ ఆర్ సి ఎస్ జెండాను ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ఆవిష్కరించారు. అనంతరం వీధులలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ శ్రమజీవుల కు అండ ఎర్రజెండా అని ఉద్ఘటించారు. ఆనాడు అమెరికా చికాగో నగరంలో అమరులు చెందించిన రక్తంతో ఈ ఎర్రజెండా ఏర్పడిందని, ఎనిమిది గంటల పని దినం, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు వినోదం అంటూ హక్కుల సాధించిన అమరుల త్యాగం ఎనలేనిదని కొనియాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ఈ 11 ఏళ్ల పరిపాలనలో పోరాటాల ద్వారా అమరుల త్యాగాలు ద్వారా సాధించుకున్న అనేక హక్కులను హరించివేశారని, 44 కార్మిక చట్టాలను రద్దు చేసే నాలుగు కోడ్ లు గా కుదించి, కార్మికులను నయా బానిసలుగా మారుస్తున్నారన్నారు. ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు తీసుకొస్తూ, అధిక ధరలు, అధిక పన్నులు వంటి భారాలను ప్రజల మీద మోపుతూ కార్పొరేట్ శక్తులకు వరాలు ఇస్తున్నారని విమర్శించారు. మధ్య భారతంలో నరేంద్ర మోడీ ఆపరేషన్ కగార్ పేరుతో సాగిస్తున్న మారణ హోమాన్ని రక్షణ నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం కార్పొరేట్లకు అడవిలోని ఖనిజ సంపదను దోచుపెట్టడానికి , అడ్డు వచ్చే ఆదివాసులను బయటకు వెళ్ళగొట్టడానికి కగార్ దాడులు జరుపుతున్నారని ఆరోపించారు. ఒకపక్క విదేశీ టెర్రరిస్టులు దేశం పై అటాక్ చేస్తుంటే సైన్యాన్ని అటువైపు మళ్ళించకుండా స్వదేశీయులైన మావోయిస్టులను అమాయక ఆదివాసుల పై విరుచుకు పడడం ఏమిటని ప్రశ్నించారు. నక్సలిజం పోవాలంటే సమస్యలు పరిష్కరించాలి కానీ మనుషులను చంపితే రాదన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, పి డి ఎస్ యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్, సోమరాజు, డాన్ శీను, దేవి, నిరీష, తిరుపతమ్మ, సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామిక సోదరి సోదరులందరికీ
# మేడే శుభాకాంక్షలు

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్

**గుంటూరు మే 01సూర్య న్యూస్ :** ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామిక సోదరి సోదరులందరికీ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గుంటూరు పశ్చిమ



నియోజకవర్గం ఇంచార్జ్ "బోన బోయిన శ్రీనివాస్ యాదవ్" "మే డే" శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గురువారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో "శ్రామికుల స్వేదం – దేశ ప్రగతికి ఇంధనం" అని, దేశాభివృద్ధిలో కార్మిక, కర్షక, శ్రామికుల పాత్ర వెలకట్టలేనిదని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణా మరియు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు "అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం" సందర్భంగా వారి సేవలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులు ఆ పథకాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.

## మే డే రోజు మండల స్థాయిలో
# జెండా ఆవిష్కరణ..ఏఐటియుసి

**మహానంది మే 01 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లి,బుక్కాపురం గ్రామంలో గురువారం మేడే సందర్భంగా మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కోటకొండ భాషా ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు టీచర్



మిద్దె,రాజేశ్వరయ్య మహానంది మండల కార్యదర్శి ఆర్ సామేలు జిల్లా నాయకులు నరసింహ, మద్దిలేటి ఎర్ర జెండాను ఎగురవేసి,మేడే వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు నరసింహులు, మండల కార్యదర్శి ఆర్ , సామేలు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. మేడేను స్ఫూర్తిగా తీసుకొని కార్మికులందరూ చైతన్యం కావాలన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులను హరించి వేస్తుందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి, మళ్లీ వెట్టి చాకిరీ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. కార్మికులందరూ ఏకమై సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎందరో అమరవీరులు త్యాగాలు చేసి 44 చట్టాలను దక్కించుకుంటే, 44 చట్టాలను ఈ బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దుచేసి, కార్మికుల పొట్ట కొట్టే విధంగా ప్రవర్తిస్తుందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్, బౌద్ధులు అందరూ అన్నదమ్ములు మాదిరిగా కలిసి జీవిస్తూ ఉంటే, భారతదేశంలో హిందూ ముస్లింల మధ్య మతోన్మాద గొడవలు సృష్టించి అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను నేరుగార్చే చట్టాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. మోడీ విధానాల వల్ల దేశంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజులపల్లె జయరాం, సిపిఎం నాయకులు రమణ, నాగార్జున, మద్దిలేటి, సి,పిఐ కార్యకర్తలు నాయకులు ఏ ఐ టీ యూ సీ సి పి ఐ సీనియర్ నాయకులు టీచర్ మిద్దె రాజేశ్వరయ్య, మండల కార్యదర్శి ఆర్, సామేలు, చల్లా, శ్రీనివాసులు,దస్తగిరి, భాస్కర్, బుక్కాపురం దస్తగిరి, రంజిత్ సింగ్, బి హర్ష, మిద్దె ఈశ్వరయ్య, బుడ్డా వెంగళ్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక

### శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక...మేడే.... దేవనకొండలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే..వేడుకలు

### మేడే ను పురస్కరించుకొని క్రాస్ రోడ్ టర్నింగ్ నందు ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహణ

**దేవనకొండ మే 01సూర్య న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పిడికిలి బిగించి కార్మిక హక్కుల రక్షణ కోసం మేడే రోజున







ప్రతినబూనుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం. నరసరావు లు తెలిపారు. గురువారం మే డే 139వ దినోత్సవం పురస్కరించుకొని దేవనకొండలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో మరియు హమాలీ కార్మికుల సమక్షంలో పలు చోట్ల అరుణ పతాకాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయని రక్తం చిందించి సాధించిన కార్మికచట్టాలు కళ్లెదుటే ఆవిరవుతున్నాయని కొత్తహక్కులు, నూతన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమోకానీ ఉన్న హక్కులు,సౌకర్యాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యత ఉన్నదన్నారు. శ్రామికవర్గ హక్కుల దినంగా యావత్తు ప్రపంచ కార్మికవర్గం 139వ మేడేను జరుపుకొంటోందని కార్మికవర్గహక్కుల పరిరక్షణ కోసం కర్తవ్యదినంగా నూతన హక్కులసాధనవ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్ధంగా నేడు పరిస్థితి మారుతోందని ప్రస్తుత పాలకుల విధానాలు పాత హక్కులన్నీ హరించి వేస్తుండడం కార్మికులను కలవరపరుస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న



పారిశ్రామిక విధానాలు, కార్మిక విధానాలు దేశ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయని 8గంటల పని విధానం స్థానంలో 12గంటల పని విధాన అమలుకు పారిశ్రామిక వేత్తలు పూనుకుంటున్నారని సమానపనికి సమాన వేతనం చట్టాలు అమలు కావడం లేదని కార్మికులు వాపోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చడం, లాభాల్లో నడుస్తున్న రైల్వేలు బొగ్గు పరిశ్రమ, విశాఖ ఉక్కు లాంటి 37ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రవేటీకరించడం లాంటి చర్యలు కార్మికవర్గాన్ని పోరాట మార్గంలోకి మళ్లిస్తున్నాయని కరోనా కాలంలో కడగండ్ల పాలైన కార్మికవర్గం నేడు ఉక్రెయినపై రష్యా దాడి సాకుతో మరింత ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కుంటోందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తెలిపారు. అనంతరం 139 వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటో, హమాలీ కార్మికుల చేయుతతో దేవనకొండ క్రాస్ రోడ్ టర్నింగ్ నందు ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి దేవనకొండ సిఐ వంశీనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు హమాలీ కార్మికులుఏఐటీయూసీ నాయకులు దస్తగిరి, బడే సాహెబ్, రామ్ లక్ష్మణ్, గంగన్న, మల్లికార్జున, రాజన్న, ఉస్మాన్, గోపాల్, రంగయ్య, వెంకటేశు, దస్తగిరి, రామస్వామి, మురళి, రమేష్, ఇస్మాయిల్, మాదన్న, బడేసా తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో
# మేడే జెండావిష్కరణలు

**చింతలపూడి మే 01 సూర్య న్యూస్:** చింతలపూడి పట్టణం మరియు ప్రగడవరం కార్యాలయం వద్ద,శివాపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ





జెండాలను కార్మికవర్గం మేడే ప్రదర్శనలు జరిపి జెండా అవిష్కరణలు కార్మికవర్గం ఉత్సాహంగా జరుపుకొన్నారు. మేడే వర్ధిల్లాలని నష్వరిచే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని నినాదాలు చేసారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద యుటిఎఫ్ జిల్లా నాయకులు పూరేటి శ్రీనివాస్, సిటీ మెడికల్ వద్ద సీనియర్ నాయకులు ఎస్. సూర్యకుమార్, ప్రజా సంఘాలు కార్యాలయం వద్ద సిఐటియు మండల కార్యదర్శి ఎం. బాలరాజు, ప్రభుత్వాసుపత్రి వద్ద సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు, అంగన్వాడీ కార్యాలయం వద్ద యూనియన్ నాయకులు ఎన్. సరోజిని, టి. మాణిక్యం, జి సరళ దేవి, ఫైర్ స్టేషన్ సెంటర్ లో పుష్పరాణి,లక్ష్మీ రాజ్యం,ప్రగడవరం పంచాయతీ కార్యాలయం వద్ద కె. చంద్రశేఖర్ రెడ్డి, శివాపురంలో ఎన్. సువర్ణ రాజు, సిపిఎం కార్యాలయం వద్ద పి. పాండురంగారావు జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల అన్ని రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం

**చింతలపూడి మే 01 సూర్య న్యూస్ :** మేడే దినోత్సవం సందర్భంగా చింతలపూడి పట్టణం మరియు మండలంలో సిపిఐ – ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో



కార్మిక హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని ప్రవేటీకరణ విధానాలను విడనాడాలని లేనిపక్షంలో కార్మిక వర్గం మొత్తం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జెండాను మండల కార్యదర్శి తొర్లపాటి బాబు ఆవిష్కరించారు. పాత బస్టాండ్ మున్సిపల్ వర్కర్స్ స్తూపం వద్ద ఏఐటియుసి జండాను జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, పట్టణ ముఠా వర్కర్స్ యూనియన్ స్థూపం వద్ద సంఘం అధ్యక్షులు మొగలి శ్రీనివాసరావు , ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ నారాయణరావు, ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద మండల ముఠావర్కర్ సంఘం అధ్యక్షులు కే అప్పారావు, సిపిఐ ఆఫీసు భవనంపై సిపిఐ జెండాను సిపిఐ మండల సహాయ కార్యదర్శి దంతా కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం కంచర్ల గురవయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో ఎస్కె కాలేషా, గంధం అంజమ్మ, ఆర్ మరియమ్మ వెలగాడి అనురాధ, ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి రాజు ప్రజానాట్యమండలి కళాకారులు ఎం అలెగ్జాండర్ విప్లవ గేయాలు ఆలపించారు, కొవ్వూరు కృష్ణ గట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చింతలపూడి మండలంలో రేచర్లలో కంచర్ల గురవయ్య దంతా కృష్ణ, ఎండపల్లి లో ఎస్కె లాల్ బి,గనిజర్లలో బోయ రాఘవ,పాత చింతలపూడిలో ముల్ల గిరి లాజరు, ముల్ల గిరి అలెగ్జాండర్, ఎర్రగుంటపల్లి లో పుల్లూరి శ్రీరామా చారి,మద్దిమద్దిన గూడెంలో రాజు బోయిన శ్రీను కంద్రిగూడెంలో పెనుమత్స రామరాజు, గనిజర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం స్థూపం వద్ద చేపల్లి శ్రీనివాసరావు, వన సంరక్షణ సమితి స్థూపం వద్ద ఆ సంఘం అధ్యక్షులు డోలా రాజేష్ చింతలపూడి పట్టణంలో కోర్టు ముందు ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం స్తూపం వద్ద జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు జెండాలు ఆవిష్కరించారు. గనిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసమే జరిగిన పోరాటంలో చికాగో నగరంలో కార్మికులు సాధించుకున్న విజయమే మేడే అని అన్నారు.

# కార్మికుల, కర్షకుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

### కార్పొరేట్, మత రాజకీయాలనుసరిస్తున్న ప్రభుత్వాలు..సిపిఎం

**దేవనకొండ మే 01సూర్య న్యూస్:** మే డే స్ఫూర్తితో నేడుదేశంలో పాలకులు అమలు చేస్తున్న కార్పొరేట్ మత రాజకయలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ హక్కుల కోసం ఐక్య పోరాటాలకు మేడే స్పూర్తిగా సిద్ధమవుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి. ఆనందబాబు బి.వీరశేఖర్ లు పేర్కొన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మండలంలో ఉత్సాహపూరితమైన వాతావరణంలో మేడే ను సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు హమాలీ వర్కర్స్ యూనియన్,అంగన్వాడీ వర్కర్స్ యూనియన్,భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ,ఐకెపి యానిమేటర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవనకొండ, తేర్నేకల్ గ్రామాలలో వివిధ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన అరుణ పతాకాలను ఐదు చోట్ల ఆవిష్కరించారు దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక సంత మార్కెట్ నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయా ప్రదేశాలలో ఆనంద్ బాబు, వీరశేఖర్, పరమేష్ ,నాగేష్, జ్యోతి ,అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగం చేసి 8 గంటల పని దినాలు సాధించుకుంటే నేడు పాలకులు చట్టాలు మార్చుతూ పని గంటల పెంపుకు నాంది పలుకుతున్నారని మేడే స్ఫూర్తితో హక్కుల సాధన ఐక్య పోరాటాలకు సిద్ధమవుదామని వారు పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి





వచ్చాక కార్మికుల దర్శకుల ప్రజల హక్కులను హరించివేస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్టుగా కుదింపు చేసి కార్మికులను పెట్టుబడుదారులకు కార్పొరేటర్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను వేగవంతం చేసిందని, వారానికి 90గంటల పని దినాలు ఉండాలని కార్పొరేట్ కంపెనీ లు చెప్పితే దానికి అనుకూలకంగా కేంద్రంలో ప్రధాని మోడీ వత్తాసు పలుకుతున్నరన్నారు. దేశంలో బీజేపీ మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను సృష్టిస్తూ కార్మిక, కర్షకులు, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతిస్తుందని ఆరోపించారు. ఒక వైపు పెట్రోల్, డిజల్, వంట గ్యాస్ ధరలు పెంచడంతోపాటు నిత్యావసర ధరలను అదుపు చేయకపోవడం వలన ప్రజలు ఏమి తినాలన్నా ఏమి కొనాలన్నా భయాందోళనకు గురై కొనగలిగే తినగలిగే స్థితిలో ప్రజలు లేరని అంబానీ ఆధానిలు మాత్రం కోట్లకు పడగలెత్తి ప్రపంచ కుబేరుల స్థాయిలకు వెళ్లిపోతున్నారని పేదవాడు మరింత పేదవాడిగా దారిద్య్రరేఖ దిగువకు 100 కోట్లకు మంది పైగా ప్రజలు ఉన్నారంటే ప్రభుత్వాల తీరు, కార్పొరేట్ రాజకీయాలు అర్థమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాండు ,బజారి, గాజుల శ్రీనివాసులు ,యూసుఫ్ భాష పరమేష్ ,దొడ్డప్ప హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు రంగన్న నాగరాజు, రంగడు, శేఖర్, సుధాకర్ ,రవీంద్ర , తిక్క రాముడు,పురుషోత్తం అయ్యాసవ్,నాగేంద్ర, కాంతయ్య, మహేంద్ర ,బడే సాబ్, మహేష్, రాము వెంకటలక్ష్మి, లక్ష్మి, మంగమ్మా, తిమ్మప్ప, విశ్వనాథ్, పరమేష్, వలి, మనోహర్, ఇనాయతుల్లా, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 02 మే, 2025

## ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాకే ఓబ్లేస్



**పామిడి మే 01 సూర్య న్యూస్** పట్టణంలో నివాసముంటున్నటువంటి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సాకే ఓబ్లేష్ ఎన్నికయ్యారు అనంతరం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి మాజీ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి కృషి ఫలితమే నాకు ఈ పదం వచ్చిందన్నారు. వారు నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తానని తెలియజేశారు.

### మండల వ్యాప్తంగా ఘనంగా

## మే డే ఉత్సవాలు

**గోరంట్ల మే 01 సూర్య న్యూస్** మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. పాలసముద్రం క్రాస్ వద్ద సిపిఎం కాలనీ నందు వ్యవసాయ





కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసి ఆంజనేయులు పూజా కార్యక్రమాలతో ప్రారంభించి ఇళ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు అచ్చమ్మ , వెంకట లక్ష్మమ్మ ఇరువురు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ కార్మికులు బానిసత్వ విముక్తి , కార్మిక హక్కుల సాధన కోసం జరిగిన సమరశీల పోరాటంలో కార్మికులు కార్మిక నాయకులు తృణప్రాయంగా ప్రాణాలర్పించి స్ఫూర్తిదాయకమైన పోరాటం నిర్వహించారు వారి త్యాగాల ఫలితం నేడు కార్మికుల హక్కులు , చట్టాలు , కనీస వేతనాలు , 8 గంటల పని విధానం. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి , 8 గంటల పని విధానాన్ని కనుమరుగు చేస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయి అని తెలిపారు. అదేవిధంగా గోరంట్ల మండల కేంద్రంలో బస్టాండ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాబాజాన్ , మహబూబ్ బాషా ల అధ్యక్షతన సిఐటియు పతాకావిష్కరణ చేశారు. ముద్దల వెంకటరమణప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు మాట్లాడుతూ మే డే అనేది కార్మికులకు పండుగ వాతావరణం హక్కుల సాధనకు దీక్ష బూనిన రోజని కొనియాడారు. ఇంకా గ్రామ పంచాయతీ కార్మికులు పంచాయతీ కాంప్లెక్స్ నందు సుధాకర్ అధ్యక్షతన పంచాయతీ కార్మికులు నారాయణ , లింగప్ప గార్లు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత మాట్లాడుతూ ఎంతోమంది కార్మికులు నాయకులు త్యాగాల ఫలితంగా సాధించిన కార్మికుల హక్కుల , చట్టాలను కార్మికుల సంఘటితంగా రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు అంజలి , నంజుండప్ప , బాబా , భాస్కర్, రత్నమ్మ , ప్యారీమా , వెంకటమ్మ , రామాంజినమ్మ , గంగమ్మ , లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి

**పామిడి మే01 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉట్లమాను సమీపంలో నివాసముంటున్న టువంటి మట్కా సత్యా కుమారుడు రఘు విషయం తెలుసుకున్న టువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి రఘు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో రఘు ఎలా మరణించారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర శివాయాదవ్, సాకే ఓబ్లేస్,సల్లు అబ్దుల్ జనార్దన్ రెడ్డి, చుక్కల సూరి తదితరులు నివాళులర్పించారు.

## ఘనంగా కార్మికుల దినోత్సవం

**హిందూపురం మే 01 సూర్య న్యూస్:** స్థానిక మునిసిపల్ కార్యాలయం నందు కార్మికుల దినోత్సవ కార్యక్రమంఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు మునిసిపల్




చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమ దోపిడీ నుండి పని సమయం 8 గంటలు మాత్రమే చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, వారికి అందవలసిన అలవెన్స్ లు అన్ని అందేందుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు మే డే అని తెలియజేశారు. అనంతరం మునిసిపల్ కార్మికులకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి, సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్ కుమార్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఈ.ఈ. ఆనందరాజు, టి.పి.ఎస్. అలివేలమ్మ, మున్సిపల్ అధికారులు, ఫిట్టర్లు మరియు మునిసిపల్ సిబ్బంది, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సై క్రిష్ణయ్య కు ఘనంగా వీడ్కోలు పలికిన

## తెదేపా మండల నాయకులు

**చక్రయపేట మే 01సూర్య న్యూస్:** బదిలీపై వెళుతున్న స్థానిక ఎస్ఐ కృష్ణయ్య కు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండల టిడిపి నాయకులు తదితరులు ఘనంగా



వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు లోమడ భాస్కర్ రెడ్డి, క్రిష్ణగిరి రమేష్ ,తదితరులు దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు క్రిష్ణగిరి రమేష్ తదితరులు మాట్లాడుతూప్రజలు, ఇతర ఉద్యోగులతో మమేకమై ఎస్ఐ, కృష్ణయ్య విధులు నిర్వహించారని, ఎటువంటి సమస్య తలెత్తకుండా చూశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,పట్టెం అశోక్,శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యోగిశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బీసీ నాయకులు క్రిష్ణగిరి రమేష్, పట్టా నరసింహులు, వీరభద్ర నాయుడు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైయస్ఆర్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**నెల్లూరు మే 01 సూర్య న్యూస్** నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో వైయస్సార్ టి యు సి జిల్లా







అధ్యక్షుడు జయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు మేరుగ మురళీధర్,మేకపాటి విక్రమ్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఆనం విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ల చేతుల మీదుగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా వైయస్సార్ టి యు సి జండా ఆవిష్కరించి మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం నెల్లూరు రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని కార్మికుల సమస్యల పైన, అపరిమిత పని గంటలు, సరైన జీతభత్యాలు ద్వారా కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో ప్రపంచంలోని అనేక కార్మిక సంఘాలు పోరాటాలు చేసి , ప్రాణ త్యాగాలు చేసి కార్మికుల హక్కుల పై సాధించిన విజయానికి చిహ్నంగా మరియు 18 శతాబ్దంలో చికాగో నగరంలో జరిగిన మారణకాండ కు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1 వ తేదీన ఈ కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నాము. ఆనాడు కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారి పోరాట పటిమను, త్యాగాలను స్వర్ణ చేసుకోవడమే ఈనాటి ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. భారతదేశంలో కూడా అదుపుతప్పిన పనివేళలు, వెట్టి చాకిరి, ద్వారా ప్రజలను కార్మిక వర్గాలను పీడించే సంపన్న వర్గాల మరియు పారిశ్రామికవేత్తల ఆలోచనలకు వ్యతిరేకంగా ఎంతోమంది పోరాడి , ప్రాణ త్యాగాలకు సిద్ధపడి రోజుకు 8 గంటల పని వేళలు, ఒక రోజు సెలవు, కార్మికుల కోసం అత్యవసర సేవలు అవసరమని ఆనాడు కార్మిక లోకం చేసిన పోరాట ఫలితమే ఈనాడు కార్మికులు అనుభవిస్తున్నారు అని తెలిపారు. ఆ కార్మికుల త్యాగాలకు గుర్తుగా ఏర్పాటు చేసిన ఈనాటి కార్మిక దినోత్సవ కార్యక్రమంలో వారందరికీ వైసార్సీపీ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని చెప్పారు. మా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తను అధికారంలో ఉన్న సమయంలో కార్మిక వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అనేక రకాల సంక్షేమ పథకాల ద్వారా వారికి సాయం చేయడం జరిగింది అని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ఆనాడు ఆటో డ్రైవర్లను, నాయి బ్రాహ్మణులు, చేనేతలు, మత్స్యకారులు, టైలర్లు మొదలగు వారందరికీ ఏదో ఒక రూపంలో ఫలాలు అందించడం జరిగింది అని తెలిపారు. ఆటో డ్రైవర్లు, టైలర్లు, నాయి బ్రాహ్మణులకు సంవత్సరానికి 10000 రూపాయలు, చేనేతలకు సంవత్సరానికి 24000, మత్స్యకారులకు మత్స్యకార భరోసా , మహిళలకు చేయూత చేదోడు వంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా అండగా నిలబడ్డారన్నారు. కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఆరోజు ఆరోగ్యశ్రీ పథకంలో అనేక వ్యాధులను చేర్చడంతోపాటు , స్థానికంగా ఉండే ఆరోగ్య కేంద్రాలను అత్యున్నతంగా అభివృద్ధి చేయడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ జిల్లాలో మేమందరం ఒక్కటిగా ఉండి కార్మికులకు సంబంధించిన ఏ సమస్య పైన అయినా ప్రభుత్వంతో పోరాడాల్సి వస్తే కార్మికులకు అండగా మేమందరం ఉంటామని హామీ ఇస్తున్నారు అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాగానే కార్మికులకు అండగా ఉండే అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## బాల్య వివాహాలు జరగనివ్వమని ప్రతిజ్ఞ



**జగ్గంపేట మే 01 సూర్య న్యూస్ :** జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎమ్ పూర్ణిమ ఆధ్వర్యంలో జగ్గంపేట లో అక్షయ తృతీయ సందర్భంగా కిశోరీ బాలికల అభ్యున్నతి కి బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు అంగన్వాడీ కార్యకర్తలు తమ వంతు కృషి చేయాలని సమావేశం నిర్వహించి హెల్ప్ లైన్ ఫ్లెక్సీ పై అవగాహన నిర్వహించి, బాల్య వివాహాలు జరగనివ్వమని ప్రతిజ్ఞ చేసిభేటీ బచావో భేటీ పఢావో అని అని నినదిస్తూ అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎమ్ పూర్ణిమ, సూపర్ వైజర్స్ ఎస్ అమ్మాజీ, సునీత, బూసమ్మ కరీ మున్నిసా, పార్వతి అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ

**గోరంట్ల మే 01 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో టిడిపి నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి



మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గోరంట్ల పట్టణానికి చెందిన హమాలి వర్కర్స్ కార్మికులకు బట్టలు, స్వీట్ బాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహాశీల్దార్ మారుతి ప్రసాద్, సీఐ బోయ శేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి ఇవాళ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, స్థానిక సర్పంచ్ సరోజ నాగేనాయక్,మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, బీరే వేణుగోపాల్ రాయల్, నిడిమామిడిప్ప, బెల్లాల చెరువు చంద్ర, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, వార్డు మెంబర్ నాగరాజు, కురుమాల జయరాం, బిజెపి మండలాధ్యక్షులు బోయలక్ష్మీనారాయణ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**కొడవలూరు మే 01 సూర్య న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలు మేరకు కొడవలూరు మండలం వెల్లాయపాలెం పంచాయతీ రామాపురం గ్రామంలో టిడిపి నాయకులు గురువారం నాడు పెన్షన్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేయడం గర్వంగా ఉందన్నారు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు పెన్షన్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కోవూరు





ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ నాయకులైన మా చేతుల మీద అవ్వతాతలకు పెన్షన్ డబ్బులు ఇస్తుంటే వారి కళ్ళల్లో ఆనందభాష్పాలు చూస్తుంటే మా జన్మతరించిపోతుందన్నారు. టిడిపి గ్రామ నాయకులు ప్రవీణ్, వినయ్, ఆదిశేషయ్య, టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

**జగ్గంపేట మే 01సూర్య న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద టీబిఆర్ అధినేత తోలేటి బాపిరాజు ఆర్థిక సహకారంతో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. క్రీస్తుశేషులు తోలేటి రామయ్య -పార్వతి దంపతుల జ్ఞాపకార్థంఈ మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే మేడే వేడుకలు పురస్కరించుకొని కార్మికులకు, బాటసారులకు,





ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు స్వయంగా మజ్జిగ అందజేశారు.


### పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన...

# జనసేన పార్టీ నాయకులు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో తేజోష్నా, పంచాయతీ కార్యదర్శి గోపాల్

**పామిడి మే 01 సూర్య న్యూస్** జనసేన పార్టీ వ్యవస్థాపకుడు రాష్ట్ర ఉప్ప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల కిందట జనసేన పార్టీ అందరూ పారిశుద్ధ్య కార్మికులతో మే ఒకటో తారీకు కలశాలన్నారు అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కే జోష్న పంచాయతీ సెక్రెటరీ గోపాల్ మరియు జనసేన పార్టీ నాయకుల చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ చేశారు పలువురు మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పంచాయతీల శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎన్నో సందర్భాల్లో మనం కార్మికులతో కలిసి పని చేయాలన్నారు ఎందుకంటే రాష్ట్రమైనా గ్రామమైన పట్టణమైన మనమందరం మన కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా శు





భ్రంగా ఉండాలన్నారు మన ఐదు గంటల నుండి రాత్రి వరకు ప్రజల కోసం పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 45 మంది పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు పారిశుద్ధ కార్మికులు లేకపోతే మనమందరం కచ్చితంగా అనారోగ్యాలు పాలు కావడం ఖాయం అందుకోసమే ఒకటికి పది సార్లు శుద్ధ కార్మికులతో మనమందరం చెప్పి పని చేయించుకోవాలి మనందరికీ బంధువులు ఎవరైనా ఉన్నారంటే కేవలం పరిస్థితి కార్మికులు మాత్రమే అన్నారు. అనంతరం పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి కార్మికుల దినోత్సవం రోజున మాకు బట్టలు చేయించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పూల రమణ, జీవన్,పవన్, బాలాజీ,బద్రి, పట్టణ ఉపాధ్యక్షుడు శరత్, ప్రధాన కార్యదర్శి షేక్షావలి, సహాయ కార్యదర్శి లాలు, వడ్డే రాము, కత్రిమల సుబ్బు లాయర్, సతీష్, జమీర్,సూర్య,ధను, సాయి,బాబు,కాజా,వడ్డే ధనుంజయ, జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ
# సద్వినియోగం చేసుకోవాలి

**బిపి,షుగర్, థైరాయిడ్ పరీక్షలు,ఉచిత మందులు పంపిణీ :డా.మునీర్ అహ్మద్ షరీఫ్**

**మిర్యాలగూడ టౌన్ మే01 సూర్య న్యూస్** మిర్యాలగూడలో ప్రతి నెల మొదటి తారీకున నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మేడే రోజు చైతన్య నగర్ లోని చౌదరి






ఫంక్షన్ హాల్ లో నడుస్తున్న పతంజలి నిత్య యోగ సెంటర్ వారు జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలు నిర్వహిస్తూ దైనందిన జీవితంలో ఉపయోగపడే సాధారణ మెడిసిన్ కూడా ఇవ్వడం జరిగింది. సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాలతో పాటు రక్తదాన శిబిరాలు,ప్రతివేసవిలో మంచినీరు,మజ్జిగ పంపిణీలు లాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంజలి యోగ సెంటర్ నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ,ప్రతినిత్యం యోగా కూడా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని,మనిషి యొక్క జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మందికి బీపీ,షుగర్,థైరాయిడ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులతో పాటు పతంజలి యోగ గురువు నాగేందర్, కరుణమ్మ, జ్యోతి, సరిత, వెంకటమ్మ, పద్మ, చంద్రకళ, సూర్యకళ,కుసుమ, శ్రీనివాస్, బ్రహ్మచారి, కొత్తపల్లి సైదులు, ల్యాబ్ టెక్నీషియన్లు లక్ష్మణ్, శ్రీనివాస్, యాదగిరి,కృష్ణ,కార్తీక్,షాహీర్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనను
# విజయవంతం చేయండి

**జగ్గయ్యపేట మే01 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నేడు అమరావతి పనుల పున ప్రారంభించడానికి



విచ్చేస్తున్న సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజలు ఆ సభకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా జగ్గయ్యపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు కోరారు. జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపాగ శ్రీకాంత్, జిల్లా కోర్ కమిటీ సభ్యులు కీసర రాంబాబు, జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ మన్నే శ్రీనివాసరావు, జిల్లా మహిళా నాయకురాలు కల్లూరి శ్రీవాణి,జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు యాపంగు రాజా, జగ్గయ్యపేట రూరల్ మండల అధ్యక్షులు పగిడి పత్తి తిరుపతిరావు, జగ్గయ్యపేట రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి కొల్లి భాను,పెనుగంచిప్రోలు మండలం కంభం నరసింహస్వామి, కీసర గోపి, నల్లబోతు శివ, సాయి, జీవన్ తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఘనంగా మే డే వేడుకలు

**జగ్గయ్యపేట మే01 సూర్య న్యూస్ :** ప్రపంచంలోని కార్మికులందరూ తమ హక్కుల సాధన దినోత్సవంగా మే 1వ తేదీని జరుపుకుంటారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పలుచోట్ల ఏఐటీయుసి జండాలను ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికులకు న్యాయంగా రావలసిన అన్ని సదుపాయాలను కల్పించాలని అసంఘటితరంగ కార్మిక కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు శంకర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమాలలో సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శులు మా శెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసుతుల్లా, ఏఐటీయుసి నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాస్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు పరుచూరి రాజేంద్ర, లంక గోవిందరాజులు, కరిసే మధు, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్ తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోళ్లు చేసేలా
# చర్యలు తీసుకోండి

**మంత్రి అచ్చెన్నాయుడును కోరిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట మే 01 సూర్య న్యూస్** రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లలో ఇచ్చిన లక్ష్యాలను సడలించి లక్ష్యాలను పెంచి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా



నిలవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు వ్యవసాయ శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును విజయవాడ లోని మంత్రి క్యాంపు కార్యాల యం వద్ద కలసి కోరారు. ఇటీవల రైతులు ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు సత్యానందరావు కృషి చేస్తున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలంలో 8,998 ఎకరాల్లో,రావులపాలెం మండలం 4728 ఎకరాల్లో,కొత్తపేట మండలంలో 6812 ఎకరాల్లో,ఆత్రేయపురం 4494 ఎకరాల్లో ధాన్యం పంట విస్తీర్ణం ఉందని తెలిపారు. 95 వేల 568 మెట్రిక్ టన్నుల దిగుబడి ఉందని వివరించారు. ఇందులో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం 30 వేల 625 మెట్రిక్ టన్నులు ఇచ్చారని మంత్రికి వివరించారు. ఈ లక్ష్యాలను పెంచి మరో 40 వేల 138 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు మంత్రి అచ్చెన్నాయుడును కోరారు. అలాగే సివిల్ సప్లై ఎండీ మనజీర్ జిలానీ సమూన్ ను కూడా కోరడం జరిగింది.

# సిఐటియు ఆధ్వర్యంలో ఉత్సాహవంతంగా సాగిన మేడే ప్రదర్శన, సభ

**కుక్కునూరు మే 01 సూర్య న్యూస్ :** కార్మిక హక్కుల కోసం మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ అన్నారు. గురువారం 139వ మేడే సందర్భంగా కుక్కునూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో జి,సి,సి హమాలి పాయింట్ నుండి మెయిన్ సెంటర్ మీదగా విద్యుత్ కార్యాలయం,కిష్టారం మీదగా చర్చి హాస్టల్ వద్దకు ప్రదర్శనగా వెళ్లి,భవన నిర్మాణ కార్మికులు,ప్రజా సంఘాలు కార్యాలయం, అంగన్వాడీ, ఆశా,లారీ, యాణిమేటర్లు కేంద్రాలు వద్ద జెండా ఆవిష్కరణలు చేశారు. ప్రజా సంఘాలు కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాని ఎంపిడిఓ రిబ్బేన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం చర్చి హాస్టల్ నిర్వహించిన సభలో సాయికిరణ్ మాట్లాడుతూ పెట్టుబడిదారి ప్రపంచానికి పుట్టినిల్లు అయిన అమెరికాలో దాదాపు 139 ఏళ్ళ క్రితమే శ్రమ దోపిడి కార్మికులు ఉద్యమించినారు. తరతరాలు దోపిడిపై తిరుగుబాటు జరిగినప్పుడు చిందిన వెచ్చని నెత్తురు కేతనమై ఎగిసింది. 1886 మే 1 అమెరికాలోని (చికాగో) నగరం కార్మికులు దర్భుర పరిస్థితి అనుభవిస్తున్న రోజులు అవి కార్మికులు రోజుకి 18 నుండి 20 గంటలు పనిచేస్తున్న దోపిడి కాలం అది పారిశ్రామిక విప్లవ ప్రారంభ దినాలలో, శ్రామికులు బానిసలుగా శ్రమించే వారు పాశ్రామిక వేత్తలు అధిక లాభాల కోసం 6,7 ఏళ్ళ




పిల్లలతోను, మహిళలతోను, ఫ్యాక్టరీలలోను, గనులలోను పనిచేయించే వారు. కార్మికులు చాకిరి కొలుములలో కుతుకుతలాడిపోయినా పట్టించుకున్న నాదుడే కనిపించలేదు. ఆ దోపిడి నుండి తిరుగుబాటు అగ్గిరాసుకుంది. రోజుకి 8 గంటలు పని విధానం కోసం చికాగో కార్మికులు 1886 మే 1న ఉద్యమించారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఐక్యమైన కార్మిక వర్గం చికాగో నగర విధుల్లో తమ హక్కులు కోసం నినదించింది ఈ పోరాటం, ఉద్యమం పెట్టుబడుదారులకి కాల్పులు జరిపించారు. ఈ కాల్పుల్లో కొంత మంది కార్మికులు పోలీసులు తూటాలకు బలి అయ్యారు. ఆ రోజు జరిగిన పోరాటంలో కార్మికుల యొక్క రక్తంతో తడిసిన ఎర్రజెండ ఏర్పాటు జరిగినది. ఆ రోజే కార్మికవర్గం చైతన్యం వెల్లువిరిసింది. చికాగో నగర వీధులలో ఉత్సాహవంతంగా కార్మికులు కదం తొక్కారు. ఆ రోజే ప్రపంచ కార్మిక దినోత్సవంగా "మేడే" ప్రసిద్ధికెక్కింది. ఏ దేశంలోనైనా సమాజ మార్పుకు చోదక శక్తి కార్మికవర్గమే, మన లాంటి వెనుకబడిన దేశాలలో కార్మికులు మరింత బాధ్యతగా వ్యవహించాల్సి ఉంటుంది. మెరుగైన సమాజం కోసం కార్మికవర్గం దీక్ష పూనాలి. ఆ మహత్తర సంకల్పంతోనే ముందుకు సాగాలని అన్నారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు,సీపీఎం మండల కార్యదర్శి భయ్యాన శ్రీను,సిఐటియు మండల కోశాధికారి బాడీస సుజాత ఉపాధ్యక్షులు షేక్ వలి పాషా, సహాయ కార్యదర్శులు మెడవరపు రమాదేవి, తిరోజుల సురేష్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శి శ్యామల లక్ష్మణ్ రావు,పట్ల లక్ష్మయ్య నాయకులు షేక్ సలీమ్ పాషా, పరిటాల సతీష్,మహమ్మద్ వలిపాషా,అన్నపూర్ణ, శ్రావణి, రమణ, ఈశ్వరమ్మ, కదారీ తిరపతయ్య, కారం రమేష్,డివైఎఫ్ఐ నాయకులు పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి బంధం ఫుడ్ ఛాలెంజ్‌లో భాగంగా
# అన్నదాన కార్యక్రమం

**రాయదుర్గం మే 01 సూర్య న్యూస్ :** ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నెల 1,15వ తేదీలలో ఫుడ్ చాలెంజ్ అంటూ అన్నార్థుల ఆకలి తీర్చే పుణ్య కార్యక్రమం





రాయదుర్గం 01-05-2025 ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ ఫుడ్ చాలెంజ్ అంటూ ప్రతినెల 1వ తేదీ మరియు 15వ తేదీలలో రాయదుర్గం నాగయ్య, మోతి శంకర్, బార్తీక సురేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం రాయదుర్గం పట్టణంలోనే ఓ పూట ఆహారం కోసం ఎదురు చూస్తున్న వారికి ఆహారం పొట్లాలు అందించారు ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ, ఆకలి బాధ చాలా భయంకరంగా ఉంటుంది,రోజులో చాలామంది ఆహారం లేక ఏమి చేయాలో తెలియక బాధ పడుతుంటారు అలాంటివారికి కొంతమందికైనా ఆకలి తీర్చాలానే సంకల్పంతో నెలలో రెండు సార్లు 1,15వ తేదీలలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం,మా సేవలలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే

**మిర్యాలగూడ నియోజకవర్గ కార్మిక,కర్షక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు**

**బిఆర్ఎస్ పార్టీ,ఆధ్వర్యంలో మేడే వేడుకల నిర్వహణ:మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ టౌన్ మే01 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణము హనుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర గల రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్, మినీ డిసిఎం డ్రైవర్స్,ఓనర్స్





అసోసియేషన్ జెండా ల ఆవిష్కరణల కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిదిగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గబి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జోహార్ కార్మికులారా దేశాన్ని నడిపించే శ్రామికులారా గుండెల్లో ఘర్షణలు గునపంలా గుచ్చుతున్న పిడికిలి బిగించి. మీ హక్కులను గెలిచిన ఓ కార్మికుడా కష్టంలో వెలుగు నింపి ఒక పూట అన్నం తో హర్షించే కర్శకుడా అందుకో మా వందనాలు మీ ప్రతిభే మా ప్రగతికి సంకేతాలు నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటున్న మిర్యాలగూడ నియోజకవర్గ కార్మిక, కర్షక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతున్న అన్నారు. కార్యక్రమములో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,యడవెల్లి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి,ఎండి. మాక్దూమ్ పాషా,ఎండి. ఇలియాస్ ఖాన్, పిన్నబోయిన శ్రీనివాస యాదవ్,పిసికే ప్రసాద్,కార్మిక విభాగం నాయకులు దుండిగాల అంజయ్య, అయిల వెంకన్న,పట్టేం శ్రీనివాస రావు,అంగోతు హాతీరాం నాయక్, మట్టపల్లి సైదయ్య యాదవ్,పునాటి లక్ష్మీనారాయణ,పేరాల కృపాకర్ రావు, ఎండి. షోయబ్,పెండ్యాల పద్మ, తిరుపతయ్య గౌడ్,ధనావత్ ప్రకాష్ నాయక్,అసిమ్,మాచర్ల అంజయ్య,అంజన్ రాజు,మేగ్య శ్రీను,గయాస్,రామవతారం, ఖాజా,బీమ్ల నాయక్,చిమట మల్లయ్య యాదవ్, బాబా,సాయి,ఫయాజ్,గంగుల బిక్షం,పట్టాభి,యాదగిరి,చలికంటి యాదగిరి, మాలవత్ రవీందర్ నాయక్,జానకి రెడ్డి, గురకులాల అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు వా0కుడోతు సురేష్ నాయక్,ధనమ్మ,ఉమా, నాంపల్లి యేసు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా
# మేడే కార్మికుల దినోత్సవ వేడుకలు

**రాయదుర్గం మే 01 సూర్య న్యూస్** నియోజకవర్గం లో గుమ్మగట్ట మండలం కేంద్రంలో మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ. ఈ కార్యక్రమానికి సిఐటియు అనుబంధం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చంద్రకళ అధ్యక్షత వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మాట్లాడుతూ,దేశాన్ని ముందుండి నడిపిస్తున్న కార్మిక కృషిని కష్టాన్ని



గుర్తించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల పని విధానం ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల ప్రాణ త్యాగాలు చేసిన తరువాతనే ఎనిమిది గంటల పని విధానం అమలు కావడం జరిగినది 150 సంవత్సరాల కిందట పెట్టుబడిదారులు 18 గంటల పని విధానాన్ని అమలుచేసి కార్మికుల కష్టాన్ని శ్రమని చెమట నీ సొమ్ము చేసుకొని అందలమెక్కడం జరుగుతున్నది కార్మికులు మాత్రం పుట గడవడానికి కుటుంబాలకి దూరమవుతూ శ్రమ దోపిడీకి గురి కావడం జరుగుతున్నది కార్మికులందరూ ఐక్యత పోరాటం చేసి తమ ప్రాణాలు పోగొట్టుకొని సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని ఇప్పుడు పోరాటాల ద్వారా సాధించుకున్న పాత లేబర్ కోడ్లను రద్దుచేసి కేవలం మరల నాలుగు లేబర్ కోడ్లు ద్వారా కేంద్ర ప్రభుత్వాలు 14 గంటల పని విధానాన్ని అమలులోకి తేవడం జరుగుతున్నది రాజ్యాంగ నిబంధనలను కొట్టివేస్తూ రాజ్యాంగాన్ని మార్చేసి 44 లేబర్ కోడ్లలుగా ఉన్న చట్టాన్ని నాలుగు లేబర్ కుదించడం దుర్మార్గమైనటువంటి చర్యలు అన్ని ఆవేదన వ్యక్తం చేశారు నాలుగు లేబర్ కోడ్లలను విధానం అంబానీ ఆదాన్ని లాంటి వాళ్ళకి అందలం ఎక్కించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి తప్ప కార్మికుల కష్టాన్ని గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం కావడం జరుగుతున్నది అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆశ వర్కర్స్ కార్మికుల జీతం పెంచి పని భారం తగ్గించాలని తెలియజేస్తున్నాము. మతాలు వేరైనా కులాలు వేరైనా కష్టపడి పని చేసే శ్రామికులందరూ ఒక్కటే అని తెలియజేసి అందరూ కలిసి చేసుకునే పండుగ మే డే దినోత్సవం దేశమంతటా చేసుకుంటున్న కార్మికుల పండుగ మేడే కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా గుర్తించి శ్రమకు తగ్గ జీతం ఇవ్వాలని పని భారం తగ్గిస్తూ మహిళల పట్ల హత్యాచారము వేధింపులు హత్యలు చేస్తున్నటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మహిళలకు రక్షణగా ప్రభుత్వాలు నడుచుకోవాలని కార్మికుల శ్రమ నీ కష్టాన్ని గుర్తించాలని పెట్టుబడిదారుల కాకుండా కార్మికులకు అండగా ఉండాలని తెలియజేస్తున్నాము లేని పక్షాన కార్మికులందరూ ఐక్యత పోరాటానికి సంసిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మంజుల వాణి రాధా సరోజ అరుణ ప్రియాంక మారెక్క సావిత్రి సుశీలమ్మ కామాక్షి మంజుల మరియ్యమ్మ అనసూయ శ్వేత కవిత మరియు ఆశా వర్కర్లు భాగ్యమ్మ వేదవతి పార్వతి బాయ్ సిరివెన్నెల వేగము మల్లమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్లు మరియు కర పత్రాల ఆవిష్కరణ

**చౌడేపల్లి మే 01 సూర్య న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చౌడేపల్లి లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిషేద చట్టం 1994 & రూల్స్ 1996పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించి వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టబోయేది ఆడబిడ్డా మగబిడ్డా అని అడగడం తెలుసుకోవడం చట్ట రీత్యా నేరమని,లింగ నిర్ధారణ పరీక్ష చేసినవారు, చేయించుకున్న వారు మరియు ప్రోత్స హించినవారు శిక్షార్హులు అని1000 మంది మగ పిల్లలకు 937 మంది ఆడపిల్లలే ఉన్నారు. 1000 మంది బాలురులకు 1001 మంది బాలికలు ఉండాలి టార్గెట్ సమాజ సమతుల్యం కొరకు. ప్రభుత్వం ఆడపిల్లలకు మరియు స్త్రీల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నది. బేటీ బచావో బేటీ పడావో, కిషోరి వికాసం వంటివి కూతురు అంటే ఆణిముత్యం. ఆడబిడ్డను రక్షిద్దాం, సృష్టిని కాపాడుదాం నే నినాదం తో ముందుకు వెళదాం అని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జమున, స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ జయమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగావివిధ యూనియన్ల ఆద్వర్యం లో మేడే నిర్వహణ

**చౌడేపల్లి మే0 1 సూర్య న్యూస్:** చౌడేపల్లి బస్టాండ్ నుండి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సిఐటియు మరియు అన్ని ట్రేడ్ ఈ నీళ్లు కలిపి ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో మే డే 1న ప్రపంచ వ్యాప్తంగా కార్మిక హక్కుల గురించి 1886 సంవత్సరము అమెరికాలో 8 గంటల పని దినం కోసం కార్మికుల సమ్మె చేపట్టారు. హేయ్ మార్కెట్ సంఘటనకు ఈ సంఘటన ఫలితము1989లో మే 1వ తేదీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా ప్రకటించారు. భారతదేశంలో ఫుల్ మీడియా1923లో చెన్నై లో లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందుస్థాన్ ఆధ్వర్యంలో జరుపబడును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1942లో 7వ భారత కార్మిక సదస్సులో ఎనిమిది గంటలకు పని దినం కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది కనీస వేతనం ఉద్యోగ భద్రత వంటి కార్మిక చట్టాలను అంబేద్కర్ రూపొందించి చట్టం చేయడం జరిగింది. ప్రస్తుతం భారతదేశంలో విశ్రాంతి కార్మికులు తినటానికి కట్టుకున్న బట్టలు వైద్యం లేక లక్షలాదిమంది విశ్రాంతి కార్మికులు రోడ్డుపైన ఉన్నారు




ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం విశ్రాంతి కార్మికులకు కనీస పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఢిల్లీలో చాలాసార్లు ధర్నాలు రాస్తారోకులు చేసిన తర్వాత కేంద్ర మోడీ ప్రభుత్వం1995 నుండి2014 ఈ మధ్య సంవత్సరంలో పదవీ విరమణ చేసిన కార్మికులకు 7500 నుండి 10000 రూపాయలు ఇస్తామని మోడీ ప్రభుత్వం ఆశ చెపుతున్నది ఎన్నిసార్లు ఆర్థిక మంత్రిని కలిసి ఉన్నత పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోయింది. మోడీ ప్రభుత్వం మే డే సందర్భంగా విశ్రాంతి కార్మికులకు కనీస పెన్షన్ ఈపీఎఫ్ ద్వారా ఇస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు డాక్టర్ చంద్ర, కేవీపీస్ మండల అధ్యక్షులు వాసు,ఏఐబిఈఏ అనుబంధ సంస్థ ఏపిసిసిబిఈఏ రాష్ట్ర కార్యదర్శి బ్యాంకు రెడ్డప్ప కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు,బహుజన్ సమాజ్ పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ వసంతపల్లి సురేష్, బస్టాండ్ శేఖర్, కృష్ణమూర్తి, చారాల వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్మి కులు రామకృష్ణ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు.

## ఘనంగా కార్మికుల మే డే దినోత్సవ వేడుకలు

**ఏలూరు మే 01 సూర్య న్యూస్.** జిల్లా లోని నూజివీడుమండలంలో పోతురెడ్డి పల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తి దారులు యూనియన్ ఆధ్వర్యంలో బుక్యా



రంగా మండల కోఆర్డినేటర్ ఎపి వి వి యు ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశ్రీ ముసునూరి మండలం కోఆర్డినేటర్ , రేఖ బాపులపాడు మండలం కోఆర్డినేటర్ ,హాజరు కావడం జరిగింది. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున కూలి మరియు అన్ని రంగాలలో పనిచేస్తున్న కూలీలను కలుపుకొని మొత్తం 80 మంది కూలీలతో మెయిన్ రోడ్ నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు కార్మికుల సమస్యల తో కూడిన నినాదాలతో నినాదాలు చేసుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుక్యా రంగా ఈ విధంగా మాట్లాడుతూ మనదేశములో 93 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరు దేశ ఆర్థిక అభివృద్ధి ఆదాయ వనరులను సమకూర్చే కూలీలుగా ఉన్నారు 50 కోట్లకు పైగా ఉన్న వీరులో అత్యధికులు రోజుకు 200 రూపాయలు కంటే తక్కువ సంపాదన తో జీవిస్తున్నారు అయితే వీరి కోసం ప్రభుత్వము ఆనాటి నుండి నేటి వరకు చట్టబద్ధత గల ఎలాంటి సామాజిక భద్రతను కల్పించడం లేదు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఇప్పటివరకు ఈ దేశ ప్రగతి వ్యవసాయ రంగంపై ఆధారంగానే జరిగిందనేది నిర్విదాంశమువ్యవసాయ రంగంలో కూలి పని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటూ జీవిస్తున్న భూమిలేని కూలీలు మిగిలి పోయారు. దళితులు ఆదివాసులు సంక్షేమ పథకాల వైపు చూసి నిరాశకు గురై ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఇప్పటి వరకు కడ నిరుపేదలగా నేమిగిలి పోయారు. అందువలన మేడే కార్యక్రమం పురస్కరించుకొని కూలీలు కొన్ని డిమాండ్ చేయడం జరిగింది. భూమిలేని బడుగు బలహీన వర్గాలకు , ఆదివాసులు, చెంచులు , కూలి పని అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూనరు. భూమిలేని కూలి కుటుంబాలను గుర్తించి ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు వ్యవసాయ భూమి ఇవ్వాలి.సీడ్ కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలను నైపుణ్యత కలిగిన కూలీలుగా గుర్తించాలి.కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలకు రసాయనిక మందుల బారిన పడి అనారోగ్యాన్ని గురి కాకుండా వారికి రక్షణ దుస్తులు ,బ్లౌజులు , చేతులు కడుక్కోవడానికి సబ్బులు , ప్రథమ చికిత్స పెట్టే, పడటానికి మంచినీటి సౌకర్యం కల్పించాలి.7%ష్ట% పే కమిషన్ సర్వే ఆధారంగా వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కూలీలకు ఒక రోజు కూలి స్త్రీ పురుషులకు సమాన వేతనాలు 850 రూపాయలు ఇవ్వాలి.కూలీలను కార్మిక కోడ్ చట్టంలో నమోదు చేయాలి.వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న మహిళ కూలీలు ప్రసూతి ప్రయోజనం కింద నెలకు 10,000 చొప్పున 5 నెలలకు 50 వేల రూపాయలు ఇవ్వాలి. కూలి పని చేసి శక్తి నశించిపోయిన వయసు పైబడిన వారిని గుర్తించి నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి.ఇల్లు ఉండి ఇల్లు నిర్మించుకోలేని స్థాయిలో ఉన్నవారు కు మరియు పూర్తిగా ఇంటి స్థలము లేదు ఇల్లు నిర్మాణం లేదు చేసుకోలేని స్థాయిలో ఉన్నవారికి ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలి ఉచితముగా. స్త్రీల పైన జరుగుతున్న దాడులు 10 సంవత్సరాల వయసు నుండి 80 సంవత్సరాల వయసు మహిళలపై లైంగిక వేధింపులు అత్యాచారాలు, మానభంగాలు, చేస్తున్న వారిని ,చట్టం ప్రకారంగా శిక్షించాలి. ఉపాధి పథకంలో పని చేసిన కూలీలకు వారం రోజుల్లోపే కూలి డబ్బులు ఇవ్వాలి.ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఉచితంగా పారా గడపార గంప పని వద్ద సౌకర్యాలు నిమిత్తము అన్ని కల్పించాలి. కుటుంబానికి జాబ్ కార్డు కాకుండా వ్యక్తిగత జాబ్ కార్డు ఒక్కరకు ఇచ్చి 200 రోజులు పని కల్పించాలి. పాదం పథకంలో పని వద్ద సౌకర్యాలు నీరు నీడ ఆయా ప్రథమ చికిత్స మరియు పారా గడపార గంప ఈ వస్తువులు ఉచితంగా ఇంతకుముందు ఇచ్చేటివి ఇప్పుడు ఇవ్వడం లేదు ఇవ్వాలి. ఈ హామీలు ప్రభుత్వం వెంటనేఅమలు చేయాలని కోరుతున్నారు.

## సిపిఐ పార్టీ,ఏఐటిసి ఆధ్వర్యంలో
## మేడే దినోత్సవ వేడుకల నిర్వహణ

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు**

**ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్**

**మిర్యాలగూడ టౌన్ మే 1 సూర్య న్యూస్** మిర్యాలగూడలో సిపిఐ పార్టీ, ఏఐటిసి ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి





సయ్యద్ వారు మాట్లాడుతూ కార్మికుల అండా ఎర్రజెండా. ఈ ఎర్రజెండా ద్వారానే ప్రజా పోరాటాలు చేసి వారు హక్కులు సాధించుకున్నారని వారన్నారు. 139వ మేడే ను అమరవీరుల స్ఫూర్తితో జరుపుకుంటూ వారు చేసిన త్యాగ ఫలితాలు కార్మికుల అండగా. ఉంటుందని వారన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి. పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప.అన్న నినాదంతో మన హక్కుల కోసం ప్రభుత్వాల మీద ప్రజా పోరాటాలు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు.కార్మికుల హక్కులను కాపాడాలంటే ఈ దోపిడి పాలనను అంతం చేయాలి. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి.కార్మికులు ఆనాడు 18 గంటల పని విధానాన్ని తగ్గించాలని కార్మికుల మధ్య, పెట్టుబడిదారుల మధ్య సుదీర్ఘమైనటువంటి పోరాటాలు జరిగినవి. ఆ పోరాటంలో వేలాది మంది అమరులైనారు. బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని పిఎఫ్ఐ ఈఎస్ఐ గ్రాటివిటీ బోనస్ పెన్షన్ చట్టాలు అమలు చేయాలి అన్నారు.హమాలీ ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమగ్ర చట్టం చట్టాన్ని తేవాలని 30000 సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని,భవన నిర్మాణ కార్మికులకు మరణానికి 10 లక్షల రూపాయలు, ప్రమాద బీమా 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని,ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ కోసం బ్యాంకులు విలియం చేయాలని కోరారు. 20వ తేదీ నాడు కేంద్ర ప్రభుత్వ విధానాల మీద అన్ని కార్మిక సంఘాలు బందు కు పిలుపు ఇవ్వడం జరిగింది.అందరు కలిసి కేంద్ర ప్రభుత్వం కన్నులు తెరిచే విధంగా అన్ని వర్గాల ప్రజలు బందుకు సహకరించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు వల్లంపట్ల వెంకన్న,మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం, మండల మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు ఎర్రబోతు పద్మ, మహిళా సమైక్య నాయకురాలు ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ,ఎర్ర ప్రమీల,సులోచన,చలి కంటి సైదమ్మ ,మచ్చ శైలజ, చింతమల రాములు, ముత్తులింగం,ఎయిర్ రాములు,లక్ష్మమ్మ,వెంకటమ్మ, మర్రి తిరుపతయ్య,మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాసుల వర్షం కురిపిస్తున్న ఇటుక బట్టీలు..!

**మూడు పువ్వులు ఆరు కాయలుగా ఫారెస్ట్ అధికారుల దందా..!...అనుమతులు లేని ఇటుక బట్టీలు..!**

**చౌడేపల్లి మే 01 సూర్య న్యూస్:** ప్రస్తుత రాకెట్ యుగంలో ప్రతి ఒక్కరు రకరకాల డిజైన్‌లతో చక్కటి గృహ నిర్మాణాలు చేస్తున్నారు. అలాంటి నిర్మాణాలకు ఇటుకలు ప్రధాన భూమిక పోషిస్తాయి. దానిని ఆసరాగా చేసుకుని దొడ్డి దారిలో చౌడేపల్లి మండలంలోని పుదిపట్ల గ్రామపంచాయతీ పరిధి లోగల మిట్టూరు లో నివాసాలకు అతి దగ్గరలో అనేక ఇటుక బట్టీలు వెలిశాయి. నిబంధనలకు విరుద్ధంగా తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరించు కుంటున్నారు. ఇటుక బట్టి ఏర్పాటు చేయాలంటే పరిశ్రమల శాఖ, మైనింగ్, రెవెన్యూ, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, ఫారెస్ట్ తదితర శాఖల నుంచి అనుమతి తీసుకోవాలి. ఇలాంటి అనుమతులు ఏమి ఎక్కడా కనిపించవు.ఎందుకంటే ఎవరికందాల్సిన ముడుపులు వారికందుతాయి కాబట్టి. స్థానికంగా అందుబాటులో ఉన్న, కలప, నాసిరకం మట్టి, ఇసుక వనరులన్నీ ఎంచక్క దర్జాగా ఉపయోగించుకుంటున్నా అడిగే దిక్కు ఉండదు. పర్మిషన్ ఉందా అంటే వ్యాపారులు ఉంది అంటారు. అధికారులు లేదు అంటారు. ఏది ఏమైనా ఇది ఒక చీకటి వ్యాపారంగా ప్రజలు చెప్పుకుంటున్నారు. జనావాసాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఇంత జరుగుతున్నా ఏ అధికారి కూడా కన్నెత్తి చూడక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.సదరు గ్రామ చుట్టుప్రక్కల గల చెరువులలో గల మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా ఒక ట్రాక్టర్ లోడ్డు వెయ్యి రూపాయల వంతున తోలుకుంటున్నారు. వీటికేమైనా నీటి పారుదల శాఖ నుండి అనుమతులు ఏమైనా తీసుకున్నారా అంటే అదికూడా లేదు. అంతే కాదండోయ్ ఇక్కడ పనిచేసే కార్మికులు ఒరిస్సా, బీహార్, చత్తీస్ ఘర్ రాష్ట్రాల నుండి ఇక్కడకు వచ్చి జీవనము సాగిస్తున్నారు. ఇక్కడ శ్రమ దోపిడీ కూడా జరుగుతుంది. ముఖ్యంగా ఇటుకల బట్టీకి వాడే కలప విచ్చలవిడిగా నరుకుతూ.. గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తూ ఇటుక బట్టీలకు అటవీ కలపను అక్రమంగా వినియోగిస్తూ కొందరు అడవులను నాశనం చేస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో అడవులున్నాయి. వాటి సంరక్షణ కు ప్రతి సెక్షన్‌కు ఒక అటవీశాఖ అధికారిని ప్రభు త్వం నియమించింది. అలాగే పలు గ్రామాల్లో వనసేవలకులనూ



నియమించారు.చెరువుల లో గల తుమ్మ చెట్లను సైతం నరికి వేస్తున్నారు. యథేచ్ఛగా ఇటుక బట్టీలకు అటవీ కలప వినియోగంపట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి ఒక్కొక్క బట్టీకి ఐదు వేల నుండి ఇరవై వేలవరకు మామూళ్ళు అందిస్తున్నారని గ్రామంలో వినికిడి. అందుకే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతరిస్తున్న అడవులు ఇటుక బట్టీలకు అటవీ కలపను అక్రమంగా వినియోగిస్తూ కొందరు అడవులను నాశనం చేస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో అడవులున్నాయి. వాటి సంరక్షణ కు ప్రతి సెక్షన్‌కు ఒక అటవీశాఖ అధికారిని ప్రభుత్వం నియమించింది. అలాగే పలు గ్రామాల్లో వనసేవలకులనూ నియమించారు. అయినా కొం దరు అడవుల్లోని కలపను విచ్చలవిడిగా నరుకుతూ గుట్టుచప్పుడు కాకుండా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. రాత్రి సమయాల్లో ఈ తంతు యథేచ్ఛగా సాగుతుంటే అటవీశాఖ అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉంటున్నారని.. ఇటుక బట్టీల వ్యాపారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.వనసంరక్షణ సమితిలు రద్దు కావడంతో అడవుల పూర్తి బాధ్యత ను ప్రభుత్వం అటవీశాఖ అధికారులకు అప్పగించింది. అప్పటి నుంచి అడవుల నుంచి కలపను ఇటుకబట్టీల వ్యాపారు లు, ఇతర కట్టెల వ్యాపారులు యథేచ్ఛగా నరికి తరలిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోకుంటే రానున్న రోజుల్లో అడవులు పూర్తి స్థాయిలో అంతరించిపోయే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.ఇటుకల తయారీకి మట్టిని ప్రతి ఏటా తీస్తుండడంతో రానురాను భూసారం తగ్గిపోతున్నది. దీంతో



ఆ పొలాల్లో భూసారం క్షీణించి పంటలు పండే అవకాశం లేకుండా పోతున్నది. అలాగే గ్రామాల్లో ఎలాంటి అనుమతుల్లేకుండానే ఇటుకబట్టీలను ఏర్పాటు చేస్తున్నారు.

**ఫారెస్ట్ అధికారి వివరణ:**

**కలపను ఇటుకబట్టీలకు వాడొద్దు**

మండలంలోని అడవుల నుంచి కలపను నరికి అక్రమం గా ఇటుక బట్టీలకు తరలిస్తే వారిపై అటవీశాఖ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం. ఇటుకబట్టీలకు ఎట్టి పరిస్థితుల్లోనూ కలపను వాడకూడదు. అడవుల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత, అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

**-ఫారెస్ట్ అధికారి,పుంగనూరు**

**తాహాశిల్దార్ వివరణ: పర్మిషన్ లేకుండా కలపను నరకొద్దు**

పట్టా భూములు, ఇతర భూముల్లో ఉన్న కలపను అనుమతి లేకుండా నరికి ఇటుకబట్టీలకు వినియోగిస్తే వాల్టా ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటా మని,.పట్టాభూముల్లోని కలపను నరకాలన్నా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందే. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు-హనుమంతు, తహసీల్దార్ చౌడేపల్లి

**లేబర్ ఆఫీసర్ వివరణ :-** ఇప్పటి వరకు తమ దృష్టికి రాలేదని, చౌడేపల్లి మండలం లో ఎటువంటి అనుమతులు లేవని, త్వరలో దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. లేబర్ అధికారి పుంగనూరు.

**ఇరిగేషన్ అధికారులు:-**ఈ సమస్య పైన ఇరిగేష న్ అధికారులను చరవాణి, లో సంప్రదించగా అందుబాటులో లేరని, ఫోన్ తీయలేదు.ఇరాగేషన్ అధికారి పలమనేరు.

## బిట్రగుంటలో రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం

**బిట్రగుంట మే 01 సూర్య న్యూస్ :** ఎంతోమంది పోరాటం కృషి ఫలితమే నేడు బిట్రగుంట రైల్వే బుకింగ్ కౌంటర్ ను పున ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు . బిట్రగుంట అంటేనే ఒక





ప్రఖ్యాత పేరుగాంచిన రైల్వే స్టేషన్ అలాంటి రైల్వే స్టేషన్ ను గతం ఏడాది కరోనా కష్టకాలంలో అనేక సమస్యలు చుట్టుముట్టడంతో బిట్రగుంట బుకింగ్ కౌంటర్ ను మూసి వేయడం జరిగింది .అనంతరం అప్పటి పాలకులు, బిట్రగుంట అభివృద్ధి కమిటీ సభ్యులు జై భీమ్ ఆక్సిస్ జస్టిస్ సభ్యులు బిట్రగుంట రైల్వే ఎంప్లాయిస్ సామాన్య ప్రజలు డాక్టర్లు తమ గలాన్ని విప్పి బిట్రగుంట రైల్వే లో బుకింగ్ కౌంటర్ ను పున ప్రారంభించాలని ఎన్నో నిరసనలు ధర్నాలు చేశారు. ఈ క్రమంలో కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని గత ఏడాది నుండి తొలగించిన బిట్రగుంట రైల్వే రిజర్వేషన్ కౌంటర్ మే 1 తేదీ గురువారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ అభివృద్ధి కమిటీ మరియు రైల్వే కార్మిక సంఘాలు చేసిన సమిష్టి కృషికి రైల్వే ఉన్నతాధికారులు స్పందించి గురువారం నుండి రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది అని తెలిపారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచి పెట్టారు. బిట్రగుంట మరియు పరిసర ప్రాంతం ప్రజలు రిజర్వేషన్ సేవలను వినియోగించుకోవాలని రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఆదాయాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం అధ్యక్షులు దాసరి సునీల్, బత్తుల రవిచంద్ర,షేక్ జహీర్, ఫ్రాన్సిస్ ఆరోగ్యరాజ్ విజయ ప్రతాప్ రెడ్డి బిట్రగుంట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

**కాకినాడ బ్యూరో/ సామర్లకోట మే 01సూర్య న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలను గురువారం సామర్లకోట సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా




నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాగంపేట రోడ్లో ఐఎంఎఫ్ఎల్ డిపో వద్ద, స్థానిక మెహర్ కాంప్లెక్స్, బళ్ల మార్కెట్, సంగీతరావుపేట, గణపతి నగరం ప్రాంతాలలోని జండా ఆవిష్కరణలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిఐటియు మండల అధ్యక్షులు బాలం శ్రీనివాసు మాట్లాడారు వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులకై కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని నేడు బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసేందుకు చూస్తుందని నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ కార్మికులందరూ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నారని అన్నారు. నాడు పోరాడి సాధించుకున్న హక్కులను నేడు హరిస్తున్నారని తక్షణం కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి వి ఎస్తేర్ రాణి, కోశాధికారి టీ. నాగమణి, ఎస్ కే ఫాతిమా, హమాలీస్ యూనియన్ అధ్యక్షులు వి అప్పలరాజు, కార్యదర్శి అమలకంటీ సోమేశ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ప్రకృతి ఈశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పెనుపోతుల సత్తిబాబు, దుప్పట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కరణం శ్రీనివాసరావు, కరణం సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు బాలం సత్తిబాబు, కరణం గోవిందరాజు, భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం అధ్యక్ష, కారుదర్శులు బాలం హరిబాబు, చల్లా మహేష్, దారబాని కృష్ణ, యువరాజు, ఐటీ వీరబాబు, కాళ్ళ లోవబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చాను

**కొడవలూరు మండలం గుండాలమ్మ పాళెంలో 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం**

**రాష్టాభివృద్ధి కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షలతో గుండాలమ్మ పాళెం గ్రామంలో శ్మశానవాటిక నిర్మిస్తాం**

**ప్రభుత్వం అధికారికంగా వారానికోసారి గ్రీవెన్స్ నిర్వహిస్తే తన నివాసంలో కోవూరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి రోజు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాం**

**కోవూరు నియోజకవర్గంలో 3 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న చంద్రబాబు నాయుడు**

**పెన్షన్ల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కొడవలూరు మే 01 సూర్య న్యూస్ :** ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామి నెరవేర్చి కోవూరు నియోజకవర్గంలో సంపూర్ణ అభివృద్ధి సాధిస్తానన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి సందర్భంగా కొడవలూరు మండలం గుండాలమ్మ పాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి పల్లంరెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి,జనసేన,బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. సచివాలయ సిబ్బంది ఇతర అధికారులతో కలిసి ఇల్లిల్లు తిరిగి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పెన్షన్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం గుండాలమ్మ పాళెం గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డును ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రతి నెల నేరుగా ప్రజలను కలిసే అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఎన్నికలలో చేసిన ప్రతి హామీ దశల వారీగా అమలు చేసుకుపోతున్నామంటూ మహిళలకు ఉచితంగా 3 సిలెండర్లు, వేట విరామ సమయంలో మత్స్యకారులకు 20 ఆర్థిక సహాయం పథకాలను ఉదహరించారు. రానున్న జూన్ నెలలో తల్లికివందనం పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. గత





ఐదేళ్లుగా అభివృద్ధి స్తంభించి అస్తవ్యస్థమైన రాష్టానికి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని 15 వ ఆర్థిక సంఘ నిధుల సద్వినియోగం ద్వారా అభివృద్ధి పనులతో గ్రామాలకు పండుగ కళ వచ్చిందన్నారు. పంచాయతి రాజ్, విద్యాశాఖ మంత్రులుగా పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు బాధ్యతలు చేపట్టాక ఇటు గ్రామీణాభివృద్ధి అటు విద్యాశాఖలో సమూల మార్పులు వచ్చాయన్నారు. నియోజకవర్గానికి ముఖ్యమంత్. మండల ఇంచార్జిల పై కొందరుప్రచారం చేస్తున్న అపోహలను నివృత్తి చేస్తూ.. నాయకుల మధ్య సమన్వయం కోసమే ఇన్చార్జీలను నియమించినట్టు పేర్కొన్నారు. రోడ్లు, డ్రైన్లతో పాటు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షల వ్యయంతో శ్మశానవాటిక నిర్మిస్తున్నట్లు ఆమె గుండాలమ్మ పాళెం గ్రామస్థులకు హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, సర్పంచ్ దివ్యారెడ్డి, జడ్పీటీసీ సరోజనమ్మ, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, మండల టిడిపి నాయకులు %+ఎచీ% శేఖర్ రెడ్డి, అమరేంద్ర రెడ్డి, స్థానిక నాయకులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి, సాయిమోహన్ రెడ్డి, సుజిత్ కుమార్ రెడ్డి, జనసేన నాయకులు నక్క శివకృష్ణ, బిజెపి నాయకులు చేకూరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో అఖిలభారత సమ్మెను
# విజయవంతం చేయాలి

**వాడవాడలా రెపరెపలాడిన ఎర్రజెండా..ఘనంగా మేడే వారోత్సవాలు**

**మణుగూరు మే 01 సూర్య న్యూస్:** హక్కుల సాధన కోసం తుపాకి గుండ్లకు ఎదురెళ్లిన కార్మికులు, ఉరికంబాలెక్కిన నాయకులు, నేడు సాధించుకున్న రక్షణ కోసం మే 20న



మరోసారి సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా 14 గ్రామపంచాయితీలలో మున్సిపాలిటీలలో సిపిఎం ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ వివిధ పని ప్రదేశాలలో సింగరేణి కాలర్స్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయితీ కార్మికులు సమితి సింగారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు, అశోక్ నగర్ సంతోష్ నగర్, లంకమల్లారం, ముత్యాలమ్మ నగర్, హమాలి కార్మికులు మణుగూరు సాంబాయిగూడెం, పగిడేరు, శాంతినగర్, గొల్ల కొత్తూరు, తిర్లాపురం, మున్సిపాలిటీ కార్మికులు, వివిధ ప్రాంతాల ప్రజలు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రద్దుచేసిన నాలుగు కోడులు తీసుకురావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మిక హక్కులు, ప్రజాస్వామ్యంలో లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మేడే వారోత్సవాలను ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కోడిశాల రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, ఆల్లె సుధాకర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు హైమావతి, కోండ్రు గౌరీ, ములకల ఉత్తం, కుంజా పసునూరి సంజీవరెడ్డి, కుంజరాజా, కుంజ నరసింహారావు, టేకుల సత్యవతి, పల్లె చంద్రయ్య, ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి గ్రామంలో...
# న్యాయ విజ్ఞాన సదస్సు

**హాజరైన పలువురు జడ్జిలు**

**నెల్లూరు మే 01 సూర్య న్యూస్ :** హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో





జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి అధ్యక్షతన మేడే సందర్భంగా దేవరపల్లి గ్రామంలో దొడ్ల డైరీ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా సేవా అధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి కే వాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 1వ తేదీన జరుపుకునే స్మారక దినం ప్రజా సెలవు దినం అని అన్నారు.చాలా దేశాలలో మే దినం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవం తో ఏకీభవిస్తాయి. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి వివరించరు.అనంతరం అక్కడున్న కార్మికులందరినీ వాళ్ళ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని గంటలు పని చేస్తున్నారు.. మీకు జీతాలు సమయానికి ఇస్తున్నారా.. లేదా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇక్కడ మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేయవలసిందిగా తెలపాలన్నారు.న్యాయ సహాయము భారతదేశంలో వ్యక్తులు మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు అని తెలిపారు. అలాంటి వారి కోసం 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగానూ వెనుకబడిన వర్గాలకు నిరక్షరాశులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయసహాయం అందజేయాలన్నారు. ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా అధికార సంస్థల నిరపరిచి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించిందని తెలియజేశారు. అలాగే మీకు ఏమి అవసరం అయినా మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చుని కోరారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ నెంబర్ ఎం సుబ్బారెడ్డి హెచ్ ఆర్ వి హరినాథ్ రెడ్డి మేనేజర్ బి సురేష్ రెడ్డి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొడవలూరులో ఘనంగా
# మేడే సంబరాలు

**కొడవలూరు మే 01 సూర్య న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కొడవలూరు లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు.






ఈ సందర్భంగా ఉదయం నార్త్ రాజుపాలెం సెంటర్లో సిపిఎం పార్టీ జెండాను పార్టీ నాయకులు ఎగరవేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం పార్టీ నాయకులు రేగడి చెలిక, సంజీవ్ నగర్ పెద్ద పుత్రుడు గంగవరం కొడవలూరు గ్రామాల్లో పర్యటించారు .ఈ సందర్భంగా ఆ గ్రామాల్లోని సిపిఎం పార్టీ అభిమానులు సానుభూతిపరులు వారికి ఘన స్వాగతం పలికారు. కొన్ని కుటుంబాల వారు సిపిఎం పార్టీలో చేరటం జరిగింది. అనంతరం సాయంత్రం ఐదు గంటల నుండి నార్త్ రాజుపాలెం సెంట్రల్ నుండి మసీదు వరకు మసీదు నుండి ఎస్బిఐ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోని. దయాకర్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు. కార్మికులంతా ఐక్యతగా పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు మండల కార్యదర్శి తలారి నరసింహులు, సిపిఎం నాయకులు దేవదానం, మా భాష, ప్రసన్నకుమార్, యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల దినోత్సవం సందర్భంగా...
# జిల్లా టీడీపీ కార్యాలయములో మేడే ఉత్సవాలు

**కాకినాడ బ్యూరో మే 01సూర్య న్యూస్** ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాజరయ్యారు. కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొండబాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్మికుల జెండాను ఆవిష్కరించారు. కార్మికులతో కలిసి మేడే





వేడుకలను జరుపుకున్నారు. కార్మికులకు స్వీట్లు పంచారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో భవన నిర్మాణ వృత్తి అత్యంత విలువైనదని ఎంత ధనికుడైన నివసించాలంటే ఇంటిని కార్మికుడే కట్టివ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్మికులందరూ గ్రూపుగా ఏర్పడి ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రమాదాల సమయంలో ఆ ఇన్సూరెన్స్ కుటుంబానికి అండగా నిలుస్తుందని వివరించారు. నేను కూడా ఒక కార్మికుడినే నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నేను ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాను కాబట్టి కార్మికుల కష్టం నాకు తెలుసు అని కొండబాబు భావోద్వేగంగా చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు. కాకినాడ నగరంలో కార్మికులకు అన్ని విధాలుగా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లెపూడి వీరు, తుమ్మల రమేష్, చింతలపూడి రవి తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు కార్మికులు ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

## అభివృద్ధిలో తమవంతుగా పారిశుద్ధ్య పోషిస్తున్న
# సోదర సోదరీమణులకు మేడే శుభాకాంక్షలు

**: సర్పంచ్ అరుణా దేవి**

**ఆలూరు రూరల్ మే 01 సూర్య న్యూస్:** పట్టణ అభివృద్ధిలో ఎంతో పాత్రను పోషిస్తూ రోజు తమ వృత్తిలో భాగంగా ఆలూరులో పారిశుద్ధ పనులను చేపడుతున్న పంచాయితీ పారిశు





ధ్య కార్మికులకు సర్పంచ్ అరుణాదేవి మరియు తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా పంచాయతీ మొత్తంగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులైన వారందరికీ మేడే శుభ సందర్భంగా శాలువా పూలమాలతో తమకు తోచినంతగా సాయమందించి, వారి సేవలు ఎంతో ప్రాముఖ్యత గలవని, వారు చేసే పని ఏ ఒక్కరూ చేయరని అలాంటి కార్మికులకు ఈ విధంగా సన్మానం చేయటం తమ కర్తవ్యం గా భావించామని వారు అన్నారు. అంతేకాకుండా పంచాయతీ కార్యాలయ వద్ద వారికి ప్రత్యేకంగా భోజన వసతి కల్పించి, వారిని సంతృప్తి పరిచారు. అంతకన్నా ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో వాహనాల తనిఖీలు ముమ్మరం




**గుంతకల్లు మే 01 సూర్య న్యూస్ :** పట్టణం లోపోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాలతో వాహనాలను తనిఖీలు చేశారు.రెండవ పట్టణ సి.ఐ ఏపి.మస్తాన్ ఆధ్వర్యంలో స్థానిక బీరప్ప దేవాలయం కూడలి లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయా రహదారుల గుండా వెళ్లిన ప్రతీ వాహనాన్ని చెక్ చేసి రోడ్డు భద్రత ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా మద్యం మరియు గంజాయిలు అక్రమ రవాణా జరుగకుండా ప్రత్యేక నిఘా వేశారు.

## ప్రజలు ప్రాణాలతో చెలగాట మాడుతున్న విద్యుత్ అధికారులు..!

**మీటర్ లో కరెంటు లైట్ వెలుగుతుంది కానీ కరెంటు లేదు**

**ఫోన్లు ఎవరికి చేసినా వారు లిఫ్ట్ చేయరు**



**ఎన్టీఆర్ బ్యూరో మే 01 సూర్య న్యూస్** ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది లైన్మెన్, ఏ ఈ , డిఇ ల పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎలక్ట్రిక్ ఉన్నతాధికారులకు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కోరుతున్నాము.రాత్రి ఒంటిగంట 45 నిమిషాల నుండి ఉదయం 6:30 వరకు జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం గ్రామంలో కరెంటు లేకపోవటం దుర్మార్గపు చర్య వీధిలైట్లు వెలుగుతున్నాయి.కానీ ఇళ్లల్లో కరెంటు లేకపోవటం ఏమిటని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు.అల్లాడిన పసిపిల్లలు, వృద్ధులు, ప్రజలు.

## హొళగుందలో వాడవాడలా వేడుకగా పెన్షన్ల పంపిణీ

**- తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య**



**హొళగుంద మే01 సూర్య న్యూస్:** దేశంలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా సంక్షేమ మార్కు ప్రజా పక్షపాత సువర్ణపాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడల కూటమి ప్రభుత్వం తరుపున అవ్వతాతలకు, వికలాంగ సోదరసోదరిమణులకు,ఒంటరి మహిళలు, కిడ్నీ వ్యాధి బాధితులకు తదితరులకు మే 1 నాడు తెల్లవారుజాము నుండే పెన్షన్లను పంపిణీ చేసినట్లు మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం తెల్లవారు జామునే పెన్షన్ దారులకు సంక్షేమ శుభాకాంక్షలు తెలుపుతూ, 2025 మే నెలలో హొళగుందలోని 4వ వార్డు మరియు బడిగే ఏరియా తదితర ఏరియాలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి తోక వెంకటేష్,కూడ్లురు ఈరప్ప తదితర నాయకులు సచివాలయ సిబ్బంది పెన్షన్ లబ్దిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో
# పోరాడుదాం

**మహబూబాబాద్ మే 01 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో సిపిఐ ఎంఎల్ న్యడెమోక్రసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అమరుడు కామ్రేడ్ తుడుం



రామన్న స్థూపంపై తుడుం వీరభద్రం, తెలంగాణ అమరవీరుల స్తూపం పై మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, కాచన పల్లి అమరవీరుల స్థూపం పై కామ్రేడ్ ఊకే పద్మం జెండాల ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఊకే పద్మ, రామగిరి బిక్షం లు మాట్లాడుతూ 1886 చికాగో కేంద్రంగా పెట్టుబడిదారీ వర్గం మీద పని గంటల తగ్గింపుపై శ్రామిక వర్గ తిరుగుబాటు సందర్భంగా ఆరుగురు కార్మికుల అమరత్వం చరిత్రలో జెండా ఎరుపెక్కిందని వారన్నారు. నాటినుండి నేటి వరకు కార్మిక వర్గం పోరాడిదినంగా నేడే ను సృష్టించిన నాటి వీర చికాగో కార్మికులకు జోహార్లు అర్పించారు. నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ నరేంద్ర మోడీ ఫాసిస్ట్ పాలన కార్మిక హక్కులను నాలుగు లేబర్ కోడలు వివరిస్తూ కార్మికులను కాల రాశారు. రైతంగానే నడ్డి విరిచే నల్ల చట్టాలు వివిధ వర్గాలను శాపంగా మారాయ న్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను దేశ సంపదను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేషన్ సంస్థలకు చేసి వారి రక్షణ కోసం లాభాలను పెంచుకొనుటకు మోడీ కార్పొరేట్ వ్యక్తులకు ప్రతినిధిగా ఉన్నాడనివారు తీవ్రంగా విమర్శించారు. అధికార మార్పిడి జరిగే 77 ఏళ్లు తర్వాత కూడా దేశంలో కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేదు. న్యాయమైన సమస్యలపై పోరాడే ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరనిబంధాన్ని ఉపయోగిస్తూ ఫాసిస్ట్ చర్యలకు కొనసాగిస్తున్నది అర్బన్ నక్సలైట్ పేరుతో ఊపా కేసులు పెడుతుంది. గారి పేరుతో ఆదివాసి గిరిజనులను హత్య చేసి అడవుల నుండి కాలు చేసి ఖనిజ సంపాదన అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని పుట్టలు చేస్తుంది ఇలాంటి పరిస్థితులలో కార్మికులు, కర్షకులు ,రైతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో అందరూ చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం, వీరబోయిన ఐలయ్య, సంగన్న ,మునీందర్,నాగేశ్వరరావు, యుగంధర్ ,మహేష్, మంగీలాల్, మురళి, లింగయ్య, చందా అరుణ, సుధాకర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మే డే వేడుకలు

**ఎన్టీఆర్ బ్యూరో మే 01సూర్య న్యూస్** జిల్లా లోని జగ్గయ్యపేట ప్రపంచంలోని కార్మికులందరూ తమ హక్కుల సాధన దినోత్సవం గా మే 1వ తేదీని జరుపుకుంటారని ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. కార్మికుల పండగ దినం మేడేని పురస్కరించుకొని గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను పట్టణంలోని అసంఘటిత రంగంలో పనిచేస్తున్నకార్మికులు ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పలుచోట్ల ఏ ఐ టి యు సి జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986 ముందు కార్మికులు వెట్టిచాకిరితో మగ్గిపోతూ రోజుకు 18 గంటలు పని చేసే వారని దీనికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మికుల ప్రదర్శన పై పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని, ఈ మారణకాండను ప్రపంచమంతా ఖండించిందని తెలిపారు. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలు అనేక ఉద్యమాలు నడిపి ఎనిమిది గంటలు మాత్రమే పని చేసే హక్కును కార్మికులు దాదాపు అన్ని దేశాల్లోనూ సాధించుకున్నారని ఈ విజయానికి సూచన గానే కార్మిక సోదరులు మేడేని జరుపుకుంటున్నారని తెలిపారు. భారత దేశంలో కార్మికుల సమస్యలపై కార్మిక సంఘాలు జరిపిన పోరాటాల ఫలితంగానే వెట్టిచాకిరి నిర్మూలన జరిగిందన్నారు. కార్మికులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో కమ్యూనిస్టు పార్టీలు విజయం సాధించారన్నారు ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్రం ప్రభుత్వం గానీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని దుయ్యబట్టారు.కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్ని ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వ పెద్దల ఆలోచన విధానంలో



మార్పు రావడం లేదన్నారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోవటం సిగ్గుచేటు అన్నారు. కొన్ని సమయాలలో ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో పని గంటలు పెంచాలని సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ నినాదాలతో కార్మిక హక్కులను హరించి పని గంటలు పెంచాలని ప్రయత్నించారని తెలిపారు.సెజ్ ల పేరుతో కార్మిక చట్టాలకు విలువ లేకుండా చేశారని దీనికి నిరసనగా భారత కార్మిక వర్గం తో పాటు కమ్యూనిస్టు పార్టీలు కూడా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలు చేసి అట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టిన చరిత్ర కూడా కమ్యూనిస్టు పార్టీలకు ఉందన్నారు. పెట్టుబడిదారీ విధానం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు సైతం కార్మికుల హక్కులపై దాడి చేస్తున్నాయని పరిమిత జీతాలు, పెన్షన్ పై కోత, నిరుద్యోగం పెరుగుదల, కనీస వేతనాలు లేకపోవడం వంటి సమస్యలు వేధిస్తున్నాయని నిత్యం ఏదో ఒకచోట కార్మికుల సమ్మెలు ఆందోళనలు భారీ ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ధరల పెరుగుదల వల్ల కార్మిక వర్గం ఎన్నో దారుణ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని నయా ఉదారవాద ఆర్థిక విధానాలు కార్మిక వర్గాన్ని వెంటాడి వేధిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల సాధనకు కమ్యూనిస్టు పార్టీలు ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటాయన్నారు. పెట్టుబడిదారుల పాలకుల కుట్రలను భగ్నం చేస్తూనే ఉంటాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికులకు న్యాయంగా రావలసిన అన్ని సదుపాయాలను కల్పించాలని అసంఘటితరంగ కార్మిక కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమాలలో భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శులు మా శెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసుతుల్లా, ఏఐటియుసి నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాస్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు పరుచూరి రాజేంద్ర, లంక గోవిందరాజులు, కరిసే మధు, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్ తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 02 మే, 2025

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

**దేవరపల్లి మే 01సూర్య న్యూస్ :** ఎనిమిది గంటల పని విధానం కార్మిక చట్టాలను కాపాడుకోవడమే నేడు కార్మికుల ప్రధాన కర్తవ్యం సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ అన్నారు ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మే డే దేవరపల్లి మండలం లో సిఐటి ఆధ్వర్యంలో 22 కేంద్రాల లో నిర్వహించారు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు నాలుగు లేబర్ కోడ్ల తో కార్మిక చట్టాలను కుదించటం దారుణం అన్నారు దేశమంటే మోడీ దృష్టిలో అంబానీ ఆదానీ లేనని విమర్శించారు ఈ నెల 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు దేవరపల్లిలో సిఐటియు జెండాను మండల గౌరవ అధ్యక్షులు టి పి లక్ష్మి ఎగరవేశారు వర్కింగ్ ప్రెసిడెంట్



ఎం వెంకటలక్ష్మి రైతు సంఘం నాయకులు ఉండవల కృష్ణారావు పిన్నమనేని సత్యనారాయణ ఆచంట సుభాష్ చంద్రబోస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ గ్యాస్ యూనియన్ నాయకులు మరి రమేష్ భవన నిర్మాణ సంఘం నాయకులు ఆయనపర్తి శ్రీనివాసరావు గేలం సత్యనారాయణ ఆశ యూనియన్ నాయకులు టాక్సీ యూనియన్ నాయకులు రాజు ఆటో యూనియన్ నాయకులు జగతి రామకృష్ణ లారీ నాయకులు రాంబాబు శుభోదయ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారుటాక్సీ యూనియన్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు జెండాను ఎస్ భగత్ ఆవిష్కరించారు.

## ఘనంగా మేడే దినోత్సవ సంబరాలు

**హొలగుంద మే 01 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కాలనీ మరియు స్థానిక బస్టాండ్ లో నందు మేడే దినోత్సవ సంబరాలను సిపిఐ మండల కార్యదర్శి



మారెప్ప మరియు సిపిఐ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ కాలనీ మరియు స్థానిక బస్టాండ్ నందు మేడే దినోత్సవం సందర్భంగా సిపిఐ జెండాను ఎగరవేసి కార్మిక దినోత్సవ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలను త్యాగం చేసి పోరాటాలు చేయటం ద్వారా కార్మిక హక్కులు సాధించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం కార్యదర్శి కృష్ణయ్య, సిపిఐ నాయకులు వెంకన్న యూసుఫ్ హనుమంతు మల్లయ్య మహిళా సంఘం నాయకురాలు భూలక్ష్మి, బసమ్మ, జాహీదమ్మ, ఖాజా మున్ని, మెహ్రూన్ ,శేకంబి, కౌసర్ భాను తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో ఏఐటీయూసీ నాయకులు జండాను ఎగుర వేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు కే రంగన్న, ఇబ్రహీం, మల్లయ్య, ఈరన్న, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### నేడు వానవోలు సబ్ స్టేషన్...

## విధ్యుత్ సరఫరాలో అంతరాయం





**గోరంట్ల మే 01 సూర్య న్యూస్ :** మండలం లోని వానవోలు సబ్ స్టేషన్ పరిధిలోని 3 గ్రామ పంచాయతీ లకు నేడు శుక్రవారం 2 వ తేదీన విధ్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుం దని (మండల విధ్యుత్ శాఖ అధికారి) ట్రాన్స్కో ఏఈ బాలకృష్ణ నాయక్ తెలిపారు, వానవోలు విధ్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తు కారణం గా వానవోలు, మల సముద్రం, గౌనువారిపల్లి పంచాయితీల పరిధి లోని అన్ని గ్రామాలకు ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4గంటలవరకు విధ్యుత్ సరఫరానిలిపివేయడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

### ఉత్సాహంగా మేడే...

## కార్మిక దినోత్సవ వేడుకలు

**యాడికి మే 01 సూర్య న్యూస్** మండల పరిధిలోని చందన గ్రామంలో 139వ మేడే కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు.



సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత అసంఘటిత రంగా కార్మికులు పోరాటానికి సంసిద్ధం కావాలన్నారు. 44 లేబర్ కోడ్ కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ చట్టాలుగా తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు సిపిఐ, యువ నాయకులు జూటూరు మహబూబ్ రబ్బాని చందన బిసి రంగప్ప సూరప్ప, ప్రజానాట్యమండలి నరసయ్య, వెంకటేశు ఏపీ పౌర హక్కుల సంఘం నేత ఆదినారాయణ, ఏపీ ప్రగతిశీల కార్మిక సంఘం నేత చెన్నకేశవుడు, తదితరులు పాల్గొన్నారు.

### దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో 25 మంది వికలాంగులకు

## కృత్రిమ అవయవాలు పంపిణీ

**కొవ్వూరు మే 01 సూర్యన్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో 25 మంది వికలాంగులకు కృత్రిమ అవయవాలు ఇప్పించడానికి విజయవాడలో సుదీక్షన్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెజర్మెంట్ క్యాంప్ నకు విరందరిని తీసుకుని వెళ్లి తీసుకురావడానికి ప్రయాణ ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన దాతలు (1)డాక్టర్ మూర్తి తాళ్లపూడి( మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటీ నర్సింగ్ హోమ్ ) 7000 రూపాయలు ,(2)బాబు అన్న, ప్రవీణ్ అన్న, నాగరాజు 9,000 రూపాయలు ,(3). బృందా చారిటబుల్ ట్రస్ట్ గోపావరం 2,000 రూపాయలు (4 )4. టీచర్ మోహన్ సార్ 1,000 రూపాయలు , (5) %ూ. ు. ూ% జొడాల వెంకటేశ్వరరావు 1,000 రూపాయలు , (6)ఫ్రెండ్ 3000 రూపాయలు , 500 రూపాయలు ,500 రూపాయలు అందినవి వికలాంగుల నిమితం మొత్తం అందిన డబ్బులు 24,000 రూపాయలు , ఖర్చు అయినవి 23,900 రూపాయలు మిగిలినవి 100 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన దాతలు అందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమం లో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీం సభ్యులు సాధనాల కిషోర్ ప్రత్తిపాటి నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భముగా కృత్రిమ అవయవాలైన జైపూర్ లెగ్స్, ఆర్టిఫిషియల్ లింబ్స్, మరియు కాలిపార్స్ కావలసినవారు ఈ క్రింద ఉన్న నెంబర్ ని సంప్రదించండి అని అన్న ప్రత్తిపాటి నాగరాజు 9391089381 దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ని సంప్రదించండి .

## పర్యాటక కేంద్రంగా ధనంబోడు బౌద్ధ స్తూపం

**జగ్గయ్యపేట మే01 సూర్య న్యూస్ :** జిల్లాలో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన జగ్గయ్యపేటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద దానికి అవకాశాలు ఉన్నాయని పురావస్తు పరిశోధకులు,ప్లీచ్ ఇండియా



సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి చెప్పారు స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం సూచనలు మేరకు ఆయన గురువారం ధనంబోడు బౌద్ధ స్తూపాన్ని, ఆరామాన్ని సందర్శించారు. 2000 సంవత్సరాల నాటి బౌద్ధ క్షేత్రానికి రవాణా పర్యాటక, సౌకర్యాలు కల్పించడానికి తగు ప్రణాళికను సిద్ధం చేయటంలో తన వంతు సహకారం అంది స్తానన్నారు.రాష్ట్ర పర్యాటక, కేంద్ర పురావస్తు శాఖ, జగ్గయ్యపేట పురపాలక సంఘములతో కలిసి తగు ప్రణాళికను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులు రప్పించటానికి విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ సహకారం కూడా తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పా రు. ఆయన వెంట మీసాల బాలాజీ రావు, సుంకర సాంబశివరావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## కార్మికుల పక్షమే కూటమి లక్ష్యం..

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**మాచర్ల మే 01 సూర్య న్యూస్ :** కార్మికుల పక్షమే కూటమి లక్ష్యం అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక




దినోత్సవం సందర్భంగా అన్నీ రంగాల కార్మికులకు ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసి, వారికి వెన్నుదండుగా నిలబడేలా కొత్త రకం పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. నాలా చట్టం రద్దు చేసి.., ఉచిత ఇసుక విధానానికి తీసుకురావడం ద్వారా భవన రంగ కార్మికులతో పాటు ఆధారిత రంగాల కార్మికులను సైతం ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతోందని స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు తీసుకొచ్చి అన్నీ ప్రాంతాల్లో పారిశ్రామిక తోడ్పటునిచ్చి..పెద్దఎత్తున ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

### ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి

## నిత్య అన్నదనానికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం మే 01 సూర్య న్యూస్:** ర్యాలీ కేశవస్వామి నిత్య అన్నదానానికి భక్తులు అందజేశారు. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు





పురుషురూపం వెనకాల స్త్రీ రూపం కలిగి స్వయంభుగా వెలసిన ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదానం అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు.హైదరాబాద్ కు చెందిన విష్ణుభట్ల నాగ కృష్ణ శ్రీనివాస్, ఉదయభారతి దంపతులు కలిసి జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారి అన్నదాన పధకమునకు రూ.5,116 రూపాయలు ఆరే అధికారులకు అందజేశారు.దాతలకు ఆల ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.


## ఘనంగా జరిగిన మేడే వేడుకలు

**చాగల్లు మే 01 సూర్య న్యూస్ :** కొవ్వూరు మండలానికి సమీపంలో ఉన్న చాగల్లు మండలంలోని చాగల్లులో ఉన్న మెయిన్ బజార్లో మే డే సందర్భంగా గురువారం ఉదయం సిపిఎం పార్టీ పతకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా చాగల్లు పార్టీ కార్యదర్శి కామిశెట్టి కనకదుర్గారావు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు కోట్లుగా విభజించి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అని అన్నారు.ఈ సందర్భంగా ఆశా కార్మిక అధ్యక్షురాలు పోచమ్మ మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని మారిస్తే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు.

## ఈదురుగాలులతో భారీగా వడగండ్ల వాన

**ఇంటిపై కూలిన భారీవృక్షం...డ్రైనేజీ కాలువ నిండి ఇళ్లల్లోకి మురుగునీరు**

**మహానంది మే 01 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామంలో వడగండ్ల వాన, ఈదురుగాలులతో గురువారం సాయంత్రం భారీ వర్షం పడింది. సుమారు



అరగంట పాటుగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో వడగండ్లు కురిశాయి. ఒక్కసారిగా కురిసిన వాన బీభత్సంతో ప్రజలు భయంతో వణికిపోయారు. గ్రామంలో ఈదురుగాలులతో భారీగా కురిసిన వర్షానికి,రైతులకు చెందిన అరటి తోటలు నేలకూలాయి. కొత్తకోట్టాలలో సుధాకర్కు చెందిన ఇంటి మీద భారీ వృక్షం నెలకోరడంతో పెను ప్రమాదం తప్పింది. గాజులపల్లె మెట్ట యందు డ్రైనేజీ కాలువలు నుండి మురుగునీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో ఇళ్లల్లోకి వచ్చిన మురుగునీరుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## జనసేన నాయకుడు పై కేసు నమోదు




**రైల్వే కోడూరు మే 01 సూర్య న్యూస్:** జనసేన సీనియర్ నాయకుడు రాయలసీమ జోనల్ కన్వీనర్ జోగినేనీ మనీ పై మంగళవారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ మీడియాకు తెలిపారు ఓబులవారిపల్లి మండలంలోని చెన్నరాజుపోడు గ్రామంలో ఏప్రిల్ 10వ తేదీ శ్రీరామనవమి గ్రామోత్సవం సందర్భంగా అర్ధరాత్రి కక్షల కారణంగా ఎన్నారై పత్తి సుబ్బరాయుడు భార్య పత్తి రాజేశ్వరి పై అక్ష సాధింపు చర్యక గా అనుచిత వ్యాఖ్యలతో జోగినేని మని దాడి చేసినట్లు ఈ నెల 11న పత్తి రాజేశ్వరి ఓబులవారిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆన్లైన్ ద్వారా తెలిపారు కేసు నమోదు చేయాలని జిల్లా పోలీస్ అధికారి నుంచి ఓబులవారిపల్లి పోలీసులకు ఆదేశాలు రావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

## వాల్మీకి సంఘం అధ్యక్షులు

**రాయదుర్గం మే 01 సూర్య న్యూస్** వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గురువారం రాయదుర్గం



మండల పరిధిలోని 74 ఊడేగోళం సమీపంలో వెలిసిన శ్రీ మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వన్నూరమ్మ వారి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. కల్యం తిప్పేస్వామి, పరమేశ్వరప్ప ల ఆహ్వానం మేరకు పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు వనిత, పురుషోత్తం లను, శివమ్మ, ఆనంద లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్థలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవ సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, కమలాక్షుడు, బోయపాటి ప్రకాష్, సభ్యులు రాయుడు సిద్ధప్ప, తిప్పేస్వామి, వెంకటేశులు, నాగయ్య, హనుమంతు, నరసింహులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండ్లపల్లి వెంకటేశ్వలు, మిత్రులు కురుబ కుమారప్ప, పోరాళ్ళ ధనార్జన పాల్గొన్నారు.

### విద్యార్థులకు వేసవికాలం...

## శిక్షణ తరగతులు ప్రారంభం


**చాగల్లు మే 01 సూర్య న్యూస్ :** మండలం లోని చంద్రవరం గ్రంథాలయం శాఖలో వేసవి కాల శిక్షణ తరగతులలో భాగంగా గురువారం ఉదయం విద్యార్థులచే గ్రంథాలయం లో నీటి కథల పుస్తకాలను చదివించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు



నెక్కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకాలను చదవడం ద్వారా మెదడుకు పదును పెట్టొచ్చని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆంగ్లంలో సులభంగా మాట్లాడటంపై శిక్షణ ఇచ్చి విద్యార్థులచే కథలను చదివించి రాయించమని తెలిపారు.

## కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు హెమ్మనూర్ సుదర్శన్ శర్మ

**శ్రీ సత్యసాయి బ్యూరో మే 01 సూర్య న్యూస్ :** మే డే సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్మికులు పడుతున్న కష్టాలు వారి బాధలను అన్ని నెమరు వేసుకుంటూ కార్మికులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్మికులకు అండగా నిలబడ్డారని, రాబోయే రోజులలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి కృషి చేస్తానని, కార్మికులకు అండగా



నిలబడిన గత మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన తర్వాత ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని, అలాంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేతను వచ్చే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, వైసిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీని గెలిపించడమే నా లక్ష్యంగా ముందుకు వెళతానని, మరొక్కసారి మే డే శుభాకాంక్షలు తెలుపుతూ కార్మికులంతా చల్లగా ఉండాలని కోరుకుంటున్నానని, హేమనూర్ సుదర్శన్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఐటిఐ కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన

# అధికారులు, ప్రజా ప్రతినిధులు

**పెనుకొండ మే 01 సూర్య న్యూస్** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో గొర్రెల పెంపక క్షేత్రం వద్ద ఐటిఐ కళాశాల నిర్మాణపు పనులకు మంత్రి సవితమ్మ గారి సూచనల





మేరకు రోజు గురువారం రహదారులు భవనాల అధికారులు ఈ ఈ సంజీవప్ప, డి ఈ వెంకటరామిరెడ్డి, జేఈ. వెంకటేశులు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రాయపరెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసులు, సర్వేయర్లు కలసి కళాశాల నిర్మాణపు అవసరమైన స్థల పరిశీలన చేశారు. నిర్మాణపు పనులకు నిధులు మంజూరైనట్లు త్వరగా పనులు పూర్తి చేయడానికి చేయవలసిన పనులు గురించి చర్చించారు. షీపారం దగ్గర గల నర్సరీ దారి ప్రక్కన గల షీఫారం బయలు నందు 2 ఎకరాల భూమిని గుర్తించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కన్వీనర్ శ్రీరాములు యాదవ్, త్రివేంద్ర, రమణమ్మ, చంద్రకాంతమ్మ, సాయి ప్రసాద్, నారాయణ నాయక్, ప్రభంజన్ స్వామి, బోయ సోము,చెంద్రాయుడు, రాము, అంజే నాయక్, గోపి కృష్ణ, మల్లికార్జున, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వర కంటి హాస్పిటల్ నందు

# ఉచిత ఓపికి విశేష స్పందన

**దాదాపు 250 మంది ఉచిత ఓపిని సద్వినియోగం**

**ఎమ్మిగనూరు టౌన్ మే 01 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కంటి హాస్పిటల్ నందు గురువారం మే 1వ తేదీ న కీర్తిశేషులు ఆడిమి వెంకటేశ్వర్లు



జయంతి సందర్భముగ ప్రజలకు ఉచితంగా O.P కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం పక్కన ఉన్న శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల నందు ఉదయం 8 గంటల నుంచి ఓపి కార్యక్రమం నిర్వహించగా దాదాపు 250 మంది ఉచిత ఓపి సద్వినియోగం చేసుకున్నారు. అదేవిధంగా తక్కువ ధరలలో laser ఆపరేషన్లు చేయించుకునేందుకు దాదాపు 80 మంది వరకు కంటి ఆపరేషన్ కొరకు బుకింగ్ చేసుకున్నారు. కంటి చూపు సమస్యలతో బాధ పడుతున్న వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని శ్రీ వెంకటేశ్వర కంటి హాస్పిటల్ డాక్టర్ ఎ. నాగ వంశీ కృష్ణ తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల ప్రత్యేకత సూది లేకుండ కుట్టు లేకుండ అమెరికన్ లేజర్ మెషిన్ థో ఆపరేషన్ చేసి గంటకే డిశ్చార్జ్ చేయగలము అని డాక్టర్ తెలియజేశారు.

# కులగణన అనేది చారిత్రాత్మక నిర్ణయం

**కొత్తపేట మే 01 సూర్య న్యూస్** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో క్యాబినెట్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం సబ్ కాసాత్– సబ్ కా వికాస్ ప్రధానమంత్రి



నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియ చేసిన కొత్తపేట మండల కమిటీ ,కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ఇళ్ల పల్లంశెట్టి అధ్యక్షత న సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కి శుభాకాంక్షలు తెలియచేసారు. స్వాతంత్ర సిద్ధించిన నాటినుండి నేటికీ కులగణన జరగలేదని 60% ఉన్న బీసీలకు సామాజిక,రాజకీయ ఉద్యోగ న్యాయం జరగడం లేదని సంచార జాతులు కడనున్న వారికి రిజర్వేషన్ ఫలాలు అందాలంటే కులగణన జరగాలని పాలూరి అన్నారు. ప్రధానమంత్రి మోడీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ లో తీసుకొన్న నిర్ణయాలకు సంభవించిన వివరాలు రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ) ను సూపర్ కేబినెట్ గా వ్యవహరిస్తారు. నిన్నజరిగిన భేటీలో కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తుంది.మోదీ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది. కులగణన అనేది చారిత్రాత్మక నిర్ణయం వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పిస్తుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణను వ్యతిరేకించి ప్రస్తుతం రాజకీయాలు చేస్తూ కొన్ని రాష్ట్రాలలో కులగణన చేసారు.కానీ వాటి లెక్కల్లో తేడాలున్నాయి అసలు లెక్కలు తేలాలంటే మాత్రం జనాభా లెక్కల తోనే సాధ్యమవుతుందని పాలూరి అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నది మోదీ ప్రభుత్వ సంకల్పం ఏప్రిల్ 20 20 లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సిన ఉన్నప్పటికీ కోవిడ్ కారణంగా వాయిదా పడ్డాయి.ఇప్పుడు కులగణనకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యదర్శి గొల కోటి వెంకటేశ్వరరావు, అన్యం సత్యనారాయణ,కోటిపల్లి సుబ్రహ్మణ్యం, భామిడిపాటి లక్ష్మీనారాయణ, బల్ల రాజు,కుడిపూడి దావీదు, తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లార్తి షేక్షావలి ,షాషావలి దర్గాలలో...

# నిత్యాన్నదానం - దర్గా నిర్వాహకుడు

**భక్తులతో కిటకిటలాడిన దర్గాలు**

**హొళగుంద మే01 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన శేక్షావలి శాషావలి దర్గాలలో గురువారం సందర్భంగా భక్తులు దర్గాలకు చేరుకొని ప్రత్యేక





ఫాతిహాలను చదివించారు. దర్గా నిర్వాహకుడు షాపీర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలను చేపట్టారు. అలాగే దర్గా ప్రాంగణంలో భక్తుల కోసం నిత్య అన్నదానం కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులు గురువారం సందర్భంగా అశేషంగా తరలివచ్చి స్వామివారికి తమ మొక్కబడులను తీర్చుకున్నారు. ఆంధ్ర కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర తదితరి ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది.

# దుద్దెబండ గ్రామంలో కాఫీ విత్ వైసిపి క్యాడర్

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్**

**పెనుకొండ మే01 సూర్య న్యూస్** మండలం లో దుద్దే బండ పంచాయితీ దుద్దే బండ గ్రామం నందు ఉదయమే గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామం మొత్తం ప్రతి గడపగడపకు వెళ్లి గుడ్ మార్నింగ్ అని ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ, నాడు జగనన్న చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, నేడు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరిచి, రాష్ట్రాన్ని దోచడమే తప్ప, ప్రజలకూ చేసింది ఏమి లేదు అని, ఈ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరిని నమ్మించి మోసం చేసిందని, ఇలాంటి చేతకాని హామీలు ఇచ్చే చంద్రబాబుని నమ్మి మోసపోకండి అని ప్రతి ఒక్కరికి వివరిస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.వి. ఉషశ్రీ చరణ్ , చరణ్ రెడ్డి సర్పంచ్ గౌతమి





శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర వైసీపీ వాల్మీకి విభాగ సెల్ అధ్యక్షుడు పొగాకు రామచంద్ర , నాగలూరు బాబు రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి,గొల్లపల్లి సూర్యప్రకాశ్ రెడ్డి,సోమందేపల్లి మండల కన్వీనర్ గజేంద్ర, సోమందేపల్లి జడ్పిటిసి డి.సి అశోక్, గుడిపల్లి కళ్యాణ్, బోయ రామాంజనేయులు,దుద్దేబండ సీనియర్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు,పెనుకొండ మండల ప్రజా ప్రతినిధులు, దుద్దేబండ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తర క్రియల్లో పాల్గొన్న

# మెట్టుకూరు చిరంజీవి రెడ్డి



**సీతారామపురం మే 01 సూర్య న్యూస్** మండలంలోని ఓగూరువాండ్ల పల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకుడు యారవ మోహన్ రెడ్డి తల్లి యారవ వెంకటసుబ్బమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. అయితే ఆమె ఉత్తరక్రియలు గురువారం సీతారామపురంలోని ఓగూరు వాండ్ల పల్లి గ్రామంలో జరిగాయి. ఈ ఉత్తర క్రియల కార్యక్రమానికి మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి నేత మెట్టుకూరు చిరంజీవి రెడ్డి హాజరయ్యారు. అనంతరం యారవ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను టిడిపి నేత మెట్టుకూరు చిరంజీవి రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టిడిపి నాయకుడు గాజులపల్లి చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మట్టి నమూనా సేకరణపై అవగాహన

**మహానంది మే 01 సూర్య న్యూస్** మండలంలోని మసీదుపురం గ్రామంలో రైతులకు మట్టి నమూనాల సేకరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ





కార్యక్రమంలో నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ ప్రతి రైతు మట్టి నమూనా సేకరణ ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని రైతులకు సూచించడం జరిగినది. మట్టి నమూనాలు తీసేటప్పుడు సరైన పద్ధతిలో తీసి ల్యాబ్ కు పంపాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించడం జరిగినది. వేసే పంట ఆధారంగా మరియు పంట వేరు వ్యవస్థ వెళ్లే లోతు ఆధారంగా 15 నుంచి 30 సెంటీమీటర్ల లోతులో వి ఆకారంలో గుంతను తీసి మట్టి నమూనాలను సేకరించాలని తెలియజేయడం జరిగినది. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చునని తెలియజేయడం జరిగినది. భూ సార పరీక్ష ఫలితాలలో వివిధ పోషకాల స్థాయిని మరియు లోపాలను తెలుసుకొని తద్వారా వాటిని సవరించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగినది. చౌడు భూములు ఉన్నచోట విడిగా మట్టి నమూనాలు తీయాలని తెలియజేయడం జరిగినది. మండలంలోని అన్ని గ్రామాల్లో పీ పీ పీ రైతు సేవా కేంద్రం సిబ్బంది మట్టినమనాలు సేకరిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగిది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, గ్రామ వ్యవసాయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్న టిడిపి నేత పిడుగు రమేష్

**సీతారామపురం మే 01 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారామపురం పంచాయతీలోని పడమటి వీధి నందు సచివాలయ



సిబ్బందితో కలిసి వృద్ధులకు పెన్షన్ నగదును టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వా తాతల ముఖంలో చిరునవ్వును చిర స్థాయిగా ఉంచడానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 4 వేల రూపాయల పెన్షన్ చేశారని అదేవిధంగా సుమారు లక్ష వితంతు పెన్షన్లను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమతి పాల్గొన్నారు.

### ఘనంగా సీనియర్ జర్నలిస్టు కురుబ పోతలయ్య

# పుట్టినరోజు వేడుకలు

**పెనుకొండ మే 01 సూర్య న్యూస్** ఘనంగా సీనియర్ జర్నలిస్టు కురుబ పోతలయ్య పుట్టినరోజు వేడుకలు సీనియర్ జర్నలిస్టు ఇస్లాపురం కురుబ పోతలయ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా ఇస్లాపురంలో ఆయన స్వగృహం నందు సహచర జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు కురువ పోతలయ్య పని చేసిన వివిధ పత్రిల్లో అనేక కథనాలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారం మార్గం చూపారని కొనియాడారు. హొదాల కోసం కాకుండా సామాజిక స్పృహ, సామాజిక భద్రత, సామాజిక బాధ్యత కోసం కృషి చేసేవారని కొనియాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ నిత్యం తాడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల వారికి బాసటగా నిలుస్తూ వారి







అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా సహచర జర్నలిస్టులకు బాసటగా నిలుస్తూ జర్నలిస్టులకు ఏమైనా సమస్యలు వస్తే వాటి కోసం పోరాడే వ్యక్తి అని పేర్కొన్నారు. అందుకే ఆయనను ఇటు అధికారులు, అటు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు గౌరవిస్తారని తెలిపారు. అటువంటి సీనియర్ జర్నలిస్టు అయిన కురువ పోతులయ్య, భవిష్యతుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కాలంలోనే నవ యువ జర్నలిస్టులకు ఆయన సలహాలు సూచనలు చాలా ముఖ్యమని వీరందరికీ ఆయన సలహాలు ఇవ్వాలని కోరుకున్న జర్నలిస్టులు,అనంతరం కేక్ కట్ చేయించారు. సహచర జర్నలిస్టులకు పంచి పెట్టారు. శాలువలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు,హైకోర్టు న్యాయవాది బహుజన చైతన్యవేదిక వస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు,కొత్తగా వచ్చిన యువ జర్నలిస్టులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

### అంగరంఘ వైభవంగా ముగిసిన...

# శ్రీ డెక్కల పోలమ్మ అమ్మవారి జాతర

**జగ్గంపేట మే 01 సూర్య న్యూస్:** గండేపల్లి మండలంలో తాళ్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ డెక్కల పోలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరాం అమ్మ






వారి జాతర ఐదు రోజులు అమ్మవారిని ఊరంతా భక్తి శ్రద్దలతో బాజా భజింత్రిలతో, ఊరేగింపు చేసిన అనంతరం ఈరోజు ఆఖరి రోజు పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిం చిన జగ్గంపేట మాజీ శాసనసభ్యులు గౌరవనీ యులు శ్రీ జ్యోతుల చంటి బాబు,బండారు రాజా, దోమల గంగాధర్, ఓబిన్ని వీరబాబు సత్యనారాయణ,పాలచర్ల రమేష్ చింతలపూడి శ్రీనివాసులు జక్కిలింక రామకృష్ణ,పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవం

**సోమందేపల్లి మే 01 సూర్య న్యూస్ :** పురస్కరించుకొని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగప్ప అధ్యక్షతన వాల్మీకి సర్కిల్ నుండి సంత మార్కెట్ రోడ్డు ధనలక్ష్మి రోడ్డు గ్రామపంచాయతీ ఆఫీస్ మీదగా కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ జండా స్తూపం దగ్గరికి చేరుకోవడం జరిగింది అనంతరం కార్మికులందరూ గుమిగూడి కెవిపిఎస్ మండల కార్యదర్శి సిపిఎం పార్టీ సభ్యులు వెంకటేశులు గారు సిఐటియు పతాకావిష్కరణ చేశారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నమయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో శ్రామికులందరూ సంఘటితంగా పోరాడాలని , కార్మిక చట్టాల రక్షణ కోసం నినదించాలని కోరారు. కార్మికులు , కర్షకులు పట్ల కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు మే 20వ తేదీన సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెలో అన్ని వర్గాల కార్మిక శ్రామికులు , కర్షకులు పాల్గొని




ప్రభుత్వాలకు కార్మిక శక్తి ద్వారా హెచ్చరించి కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్ లను రద్దు పరచి , రైతులకు కనీసం మద్దతు ధర , వ్యవసాయ కూలీలకు పని భద్రత కల్పించే విధంగా సంఘటితంగా సమ్మెను జయప్రదం చేయడానికి మేడే స్ఫూర్తితో ముందుకు రావాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా క నాయకులు నాగభూషణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బెస్త క్రిష్టప్ప , సిపిఎం పార్టీ మాజీ వార్డ్ మెంబర్ బోయ వెంకటేష్ , కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు ఈడుగ రామకృష్ణ , కెవిపిఎస్ మండల నాయకులు గోవిందప్ప , భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి రవి , గ్రామపంచాయతీ నాయకులు నరసింహా మూర్తి , అశ్వర్థప్ప , ఆశ , అంగన్వాడీ కార్మికులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 02 మే, 2025

### 11వ వార్డు మోడల్ కాలనీలో...

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

**హిందూపురం మే 01సూర్య న్యూస్ :** హిందూపురం 11వ వార్డు మోడల్ కాలనీ లో వార్డు కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన ఎన్డీఏ




ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డి. ఈ .రమేష్ ,బిజెపి రాష్ట్ర నాయకులు సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమమే వారి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ,బీసీ కార్పొరేషన్ , సోషల్ ఏజెన్సీ ఫర్ పీపుల్స్ ఎంప్లాయిమెంట్ వారి సహకారంతో మోడల్ కాలనీలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించడం చాలా సంతోషకరమని తెలియజేశారు ,అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని తెలియజేశారు ,ఇటువంటి గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టడానికి కారకులైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కి ,మంత్రివర్యులు సవితమ్మ కి , సహకరించిన మెప్మా డిపార్ట్మెంట్ కి ట్రైనింగ్ సెంటర్ కోసం స్థలం కేటాయించిన శంకర్ స్వామికి ప్రజల తరఫున ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బిజెపి నాయకులు రమేష్ రెడ్డి , సతీమణి అంజలి రమేష్ రెడ్డి ఇరువురిది పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర,చైర్మన్ సతీమణి రాధమ్మ, కౌన్సిలర్స్ నాగమణి, సునీతమ్మ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మహాలక్ష్మి,మెప్మా సంఘాల జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, 11వ వార్డు టిడిపి ఇంచార్జ్ అరుణమ్మ,సరస్వతి, చిలుమత్తూరు మండల అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, హసీనా, ఆర్ పి లు నాగలక్ష్మి, స్వప్న, అలివేలు, పట్టణ ప్రధాన కార్యదర్శిరవి, ఉష,లక్ష్మీనారాయణ, శంకరమ్మ, శివప్ప, చౌడప్ప, నాగేష్, వినయ్, సాయి, గణేష్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావాలి


**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**


**అనంతపురం మే01 సూర్య న్యూస్:** జిల్లాలో గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. గురువారం రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఎం.బండమీదపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలోని లాలాసాహెబ్ పల్లి వద్దనున్న చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్వయంగా గడ్డపార చేతబట్టి జిల్లా కలెక్టర్ ఉపాధి పనులు చేశారు. రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల పనులు చేయగలుగుతున్నారు, మంచినీరు ఇస్తున్నారా, నీడ ఏర్పాటు చేశారా, ఇతర వివరాలు, కూలీల సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలను తీసుకురావాలన్నారు. ఉపాధి పనులను చక్కగా చేయాలని, యావరేజ్ రేట్ పెరగాలన్నారు. కూలీలకు నీడ పెద్దగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు చేసేటప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు తోడుగా ఉంటాయన్నారు. ఉపాధి పనులు చేస్తే రోజుకు 300 రూపాయలు వస్తుందని, గ్రామంలో ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు రావాలని, మీ చుట్టుపక్కల వారికి కూడా ఉపాధి పనులకు రావాలని కూలీలు చెప్పాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తదనంతరం రైతు సాధిక్ వలీ తోటలో ఫారంపాండ్ నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ తరువాత గ్రామంలో రైతు బి.గోవిందు నిర్మించుకున్న పశువుల షెడ్డును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. 2.30 లక్షల రూపాయల అంచనాతో పశువుల షెడ్డును ఏర్పాటు చేయడం జరగగా, రైతుకు బహువార్షిక పశుగ్రాస క్షేత్రం (పెరినియం ఫాడర్)ను ఇచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ చివరన ఏర్పాటు చేసిన పశువుల తొట్టెను తనిఖీ చేశారు. ఆ తరువాత గ్రామంలో ప్రజలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ సాధించడంలో భాగంగా జిల్లాలోని గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా మార్చాలన్నారు. ఇందుకోసం గ్రామాల్లో గోశాలలు ఏర్పాటు, ఇంకుడు గుంతలు, ఫారంఫాండ్లు, పశువుల షెడ్లు, నీటి తొట్టెలు, బహువార్షిక పశుగ్రాస క్షేత్రం ఏర్పాటు, తదితరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, వీటన్నింటి ద్వారా గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేసిన విధంగా పేదల సేవలో ప్రభుత్వం కింద తరలివచ్చి ఇంటింటికి వెళ్లి పెన్షన్లను ఇవ్వడం, గ్రామ అభివృద్ధి పనులు చేస్తున్నామని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి నెల ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందిస్తున్నామని, ఈరోజు రాప్తాడు నియోజకవర్గంలోని బండమీదపల్లిలో పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి అందించామన్నారు. గ్రామంలో పరిశుభ్రత ఇంకా మెరుగయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం మానివేయాలని, మురికినీరు వెళ్లేందుకు కాలువలు ఉండాలని, గ్రామం గురించి, మీ చుట్టుపక్కలవారి గురించి ప్రజలంతా ఆలోచించాలన్నారు. వేసవికాలంలో 100 శాతం జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావాలని, పనులకు వెళ్తే ఆదాయం వస్తుందని, కూలీలంతా పనులకు వచ్చేలా చేయాల్సిన బాధ్యత ఎంపీడీవో, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులపై ఉందన్నారు. ఉపాధి పనులు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని, ఎక్కువ పంటలు పండించే అవకాశం ఉంటుందన్నారు. హార్టికల్చర్ లో మామిడి తోటల పెంపకాన్ని మరింత ఎక్కువ ప్రోత్సహిస్తామని, ఉపాధి హామీ కింద ఉద్యాన పంటల మొక్కలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఉండాలని, పొలాల్లో ఫారంపాండ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంటి వద్ద పశువులు ఉండాలని, వాటి నుంచి ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా చిత్తూరు జిల్లాలో గోశాలలను ఏర్పాటు చేయగా, రెండవ స్థానంలో అనంతపురం జిల్లాలో 1,400 పైగా గోశాలలను ఏర్పాటు చేశామని, వాటిని ఇంకా ఎక్కువగా చేపడుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బండమీద పల్లి నుంచి లాలాసాహెబ్ పల్లి వరకు తారు రోడ్డు నిర్మించాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు గ్రామానికి రోడ్డు మంజూరు చేస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. చివరగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం (ఎస్డబ్ల్యుపిసి షెడ్డు)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, డిఎల్డిఓ లాలితాబాయి, తహసీల్దార్ విజయ కుమారి, ఎంపిడిఓ విజయలక్ష్మి, డిఎల్పీఓ విజయ కుమార్, సర్పంచ్ పద్మావతి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రుని చిత్రంతో చిత్ర లేఖనంలో విద్యార్థిని ప్రతిభ

**మంత్రాలయం మే 01 సూర్య న్యూస్** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి చిత్రాన్ని పెన్సిల్ తో వేసి చిత్రలేఖనంలో ముకుంద ప్రియ అనే విద్యార్థిని తన ప్రతిభను చూపింది. స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన సుజిత మల్లికార్జున కూతురు ముకుంద ప్రియ శ్రీ వైష్ణవి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 8 వ తరగతి పూర్తి చేసుకుని 9 వ తరగతి లోకి అడుగు పెడుతుంది. గతంలో కూడా సుద్దముక్కతో రాకెట్ ను వేసి సూక్ష్మ కళాకారిణి ప్రతిభ చూపిన ముకుంద ప్రియ వేసవి సెలవులు ఉండడంతో చిత్ర లేఖనం పై దృష్టి సారించింది. అందులో భాగంగానే రాఘవేంద్రస్వామి బాలకృష్ణుని మూర్తిని ముఖానికి హత్తుకునే విధంగా బృందావనంతో పాటు చిత్రం వేసిన రూపం, శివుడు, ఆంజనేయస్వామి రూపాలను వేసిన చిత్రాలు సోషల్ మీడియాలో హల్చల్ అవుతుంది. విద్యార్థిని ప్రతిభను చూసి శభాష్ అంటున్నారు.






### పి హెచ్ ఆర్ సి కార్యాలయంలో

## ఘనంగా మేడే వేడుకలు

**యాడికి మే 01 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని కోన రోడ్డు ప్రధాన కూడలిలో ఉన్న పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో పి హెచ్ ఆర్ సి నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర




ఆదేశాల మేరకు గురువారం కార్మికుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి మాట్లాడుతూ టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చు కానీ కార్మికులు శ్రమతో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని , కార్మికులు ఎవరికి వారు అప్డేట్ అయ్యి ఇతర పనులకు వెళ్తే నిత్యం అవసరం అయ్యే ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రీ, పెయింటర్ వంటి పనులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్, గ్రాసరీ, కొరియర్ డెలివరీ బాయ్స్ ఎవరి స్థాయిలో వారు దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నార ని,అందువల్లే మన పనులు అనుకున్న సమయానికి పూర్తవుతున్నాయన్నవిషయంగుర్తుంచుకోవాలన్నారు.మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూపు చూడ కూడదని ప్రతి ధనవంతుని అభివృద్ధిలో అడుగడుగునా కార్మికుల శ్రమ ఎంతగానో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రెసిడెంట్ విశ్వనాథ్, స్టేట్ జనరల్ సెక్రెటరీ నారాయణస్వామి, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, హెల్త్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, మహేష్, రవి, శివకోటి, శివ ప్రసాద్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి నేత కుటుంబ సభ్యుల పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు మే01 సూర్య న్యూస్:** వై ఎస్ ఆర్ సి పి అన్నమయ్య జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు సానుగారి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులును కుమారులు విశ్వనాథరెడ్డి



సుబ్బారెడ్డి సంతానం ను సర్పంచ్ నూక జయపాల్ రెడ్డి పరామర్శించారు అనంతరం సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు ఫోన్ కాల్ ద్వారా రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు సానుగారి సుబ్బారెడ్డి సంతానం పరామర్శించి ధైర్యం చెప్పారు పార్టీ నుండి తమ వంతు సహాయ సహకారాలు సుబ్బారెడ్డి కుటుంబానికి అందిస్తామని తెలిపినట్లు విశ్వనాథరెడ్డి తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో జై జైపాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి అనుచరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కుమారులు విశ్వనాథరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, బామ్మర్దులు భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శేషారెడ్డి, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభవంతుడికి ఘన సన్మానం

**జగ్గంపేట మే01సూర్య న్యూస్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 579 మార్కులు తెచ్చుకునే మండలానికి ప్రథమ స్థానంలో నిలిచిన అన్నాందేవుల అన్నం దేవుల సామ్యూల్ రాజును వాళ్ళ తల్లి దండ్రులను జిల్లా కలెక్టర్ కాకినాడ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రతి మండలం లో ఎస్ఎస్సి 2025 పబ్లిక్ పరీక్షలు అందరికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం



లో సన్మాన చేయడం జరిగింది మండలంలో పదవ తరగతిలో ఫస్ట్ వచ్చిన విద్యార్థిని మరియు వారు తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మెమొంటో బుక్కు 10,000 ప్రైజ్ మనీ తో ఘనముగా సన్మానించినారు మండలంలోని ప్రైవేట్ స్కూల్ కంటే గవర్నమెంట్ స్కూల్ లో చదివిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినందుకు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో మంచి ప్రతిభ కనబరిస్తూ ఇంటర్మీడియట్ డిగ్రీలో మంచి మంచి ప్రతిభ సాధించి వారు అభివృద్ధికి కృషి చేయగలరని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంసించారు విద్యార్థుల గవర్నమెంట్ స్కూల్ చదివి మంచి మార్కులు సాధించినందుకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టి వి ఎస్ రంగారావు, తరగతి ఉపాధ్యాయులు దాడి బాబురావు మరియు ఉపాధ్యాయులను అభినందించారు చదువు చెప్పిన గురువు గారిని తల్లిదండ్రులను మీ సొంత గ్రామమునకు మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోళ్లు ను నిలిపివేసిన

## రైతు భరోసా కేంద్రాలు

**కొవ్వూరు మే 01 సూర్య న్యూస్ :** మండలంలో ధాన్యం కొనుగోళ్లు గత పది రోజులుగా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు రైతు భరోసా కేంద్రలకు వెళుతుంటే



టార్కెట్లు పూర్తయ్యాయని రైతు భరోసా అధికారులు చెబుతున్నారని ఈ సందర్భంగా రైతులు ఆవేదన చెందుతున్నరంటూ ఈ క్రాఫ్ట్ నమోదు తో ప్రభుత్వం వద్ద లెక్కలు ఉంటుంటే టార్గెట్లు ఎలా పూర్తయ్యాయో చెప్పాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు కోసం ఆవేదన చెందుతున్నారు.

## రైల్వే కోడూరు గంగమ్మ విచ్చేసిన ఎంపీ మిథున్, ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు మే 01 సూర్య న్యూస్:** గంగమ్మ తల్లి జాతర సందర్భంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి రాయలసీమ జోన్ లెవల్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు



శివారెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్ పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ సర్పంచ్ శివయ్య ఉప సర్పంచ్ శివ సాయి మేడ వెంకటసుబ్బయ్య విజయ్ కుమార్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటుసార రహిత మండలంగా తీర్చిదిద్దాలి

**ఫారెస్ట్ భూములలో నాటు కాస్తే ఫారెస్ట్ చట్టం అమలవుతుంది...రెవెన్యూ శాఖ, ఎక్సైజ్ శాఖ, ఫారెస్ట్ శాఖ అధికారుల సమావేశం**

**మాచర్ల మే 01 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నాటు సారాయి నిర్మూలనకు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన "నవోదయం - 2.%వా%" కార్యక్రమములో భాగంగా మండల స్థాయి కమిటీ సభ్యులైన తహశీల్దార్ కిరణ్, ఫారెస్ట్ ఆఫీసర్ విజయ లక్ష్మీ, మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయములో మండల స్థాయి కమిటీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో నాటు సారాయి నిర్మూలించటానికై మండలంలోని పలు గ్రామాలకు క్యాటగిరీలుగా కేటాయించారు. అందులో భాగంగా "%వా% కేటగిరి" గ్రామలుగా హసనబాద్ తండా, చింతల తండా, రేగులవరం తండా లను కేటాయించారు. ఆ గ్రామాలలో నాటు సారాయిని నిర్మూలించటానికి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని, నిరంతర నిఘా ఏర్పాటు చేస్తూ వచ్చిన సమాచారం ప్రకారం దాడులు నిర్వహించటానికి గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి 5 ప్రత్యేక టీము లను ఏర్పాటు చేసుకోవటం జరిగినదని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు.అదే విధముగా మాచర్ల మండలాన్ని నాటుసార




రహిత మండలంగా ప్రకటించే దిశగా అందు కోసం పాత ముద్దాయిలందరిపై నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైతే నాటు సారాయి తయారు చేయడం మనుకొంటారో వారికి ప్రత్యామ్నాయ జీవనోపాదదికై వారి యొక్క కుటుంబ వివరాలు సేకరించి, వారి యొక్క జాబితాను కలెక్టర్ కు వీలైనంత వారం రోజుల్లో సమర్పించాలని తహశీల్దార్ కిరణ్ కోరారు.ఆదేవిధముగా నాటు సారాయి తయారీకి ప్రధాన ముడి సరుకయిన బెల్లం కొనుగోలు, అమ్మకాలను క్రమబద్ధీకరిస్తూ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని చర్చించుకున్నారు. ఎవరైన ఫారెస్ట్ భూములలో నాటు సారాయి కాసినట్టయితే ఎక్సైజ్ చట్టాలతోపాటు, ఫారెస్ట్ చట్టాలు కూడ అమలుపరుస్తామని ఫారెస్ట్ ఆఫీసర్ విజయ లక్ష్మి తెలిపారు. అదే విధముగా నవోదయం - 2.%వా% కార్యక్రమము విజయవంతం కావటానికి ప్రజలు అందరూ సహకరించాలని, నాటు సారాయి కి సంబదించిన సమాచారం ఉన్నట్లయితే ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ కు సమాచారం అందించాలని వారి సెల్ నెంబర్ ను 8555966363 తెలిపి, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ, ఎక్సైజ్ శాఖ, ఫారెస్ట్ శాఖ, సంబంధితా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.